




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 193 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 20 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 193 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 20 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య

# కీలక ఒప్పందం...

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
- బిల్ గేట్స్ తో కీలక సమావేశం
- కీలక రంగాల్లో సహకారంపై లోతైన చర్చ
- ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువర్గాలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదురింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించదగిన పరిష్కారాలను అనుసంధానించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి రూపకల్పన చేస్తుంది. దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ

వివరాలు 2లో..

## బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగింది

- ఢిల్లీలో చంద్రబాబు పర్యటన
- బిల్ గేట్స్ తో సమావేశం
- ఏపీ అభివృద్ధిలో గేట్స్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తుందన్న చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీ పర్యటనలో భాగంగా టెక్ దిగ్గజం, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశం గురించి చంద్రబాబు ట్వీట్ చేశారు. బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగిందని వెల్లడించారు. ఏపీ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఏ విధంగా భాగస్వామ్యం కావొచ్చనే అంశంపై ఫలప్రదమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆరోగ్యం, విద్య,

వివరాలు 2లో..

## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను

# ప్రోత్సహిస్తాం

- శాసనసభలో వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి
- ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం
- రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకువచ్చినట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాల యాలను ప్రోత్సహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ రెండో సవరణ బిల్లు-2025ను మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టగా, సభ ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకురావడం జరిగింది. సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రీన్ ఫీల్డ్ గురించి ఇప్పటికే చర్చించాం. బ్రౌన్ ఫీల్డ్ కింద ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని అనుకున్నప్పుడు... కేంద్ర, రాష్ట్ర నిబంధనల ప్రకారం వీవీఐటీ ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని

వివరాలు 2లో..

## వైసీపీకి బిగ్ షాక్:

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా..



పెన్ పవర్ డెస్క్:2024 ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత వైసీపీకి కీలక నేతలంతా ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వైసీపీకి మరో షాక్ తగిలింది. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు రాజశేఖర్. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్సీలు పార్టీని వీడగా.. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న

వివరాలు 2లో..

## మర్రి రాజశేఖర్ రాజీనామా వెనక్కి తీసుకోవాలని

# కోరిన బొత్స

- వైసీపీకి మరో దెబ్బ
- పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి మర్రి రాజశేఖర్ రాజీనామా
- ఐదుకి పెరిగిన వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య



పెన్ పవర్ డెస్క్:ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యాక వైసీపీ నుంచి వలసలు భారీగా కొనసాగుతున్నాయి. జగన్ నాయకత్వంలోని

వివరాలు 2లో..

## సునీతా విలియమ్స్...

# మీరు పట్టుదల అంటే ఏంటో చూపించారు

- సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమిపైకి సునీత, బుచ్ విల్మోర్
- వ్యోమగాములను ప్రశంసిస్తూ ప్రధాని మోదీ ట్వీట్
- వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తి అని కొనియాడిన ప్రధాని




పెన్ పవర్ డెస్క్:సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపైకి తిరిగొచ్చిన సునీతా విలియమ్స్, ఇతర వ్యోమగాములను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. పట్టుదల అంటే ఏంటో చూపించారని, ఎంతో మందికి స్ఫూర్తి అంటూ వ్యోమగాములను కొనియాడుతూ

వివరాలు 2లో..

## చంద్రబాబు, లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కల్యాణ్



పెన్ పవర్ డెస్క్:పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరగడం తెలిసిందే. జయకేతనం పేరిట నిర్వహించిన ఈ సభ విజయవంతంగా ముగిసిన సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరగడం తెలిసిందే. జయకేతనం పేరిట నిర్వహించిన ఈ సభ విజయవంతంగా ముగిసిన

వివరాలు 2లో..

## హైడ్రాపై మరోసారి తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

- పేదల నిర్మాణాలు మాత్రమే కూల్చితే లాభం లేదని వెల్లడి
- పెద్దల భవనాలు కూడా కూలిస్తేనే ప్రభుత్వ భూములు రక్షించినట్లు అన్న హైకోర్టు
- చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్న హైకోర్టు




పెన్ పవర్ డెస్క్: హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పెద్దల భవనాలు కూల్చినప్పుడే ప్రభుత్వ భూములు రక్షించి నట్లు అవుతుందని హైకోర్టు వ్యాఖ్యానిం చింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని కేవలం

వివరాలు 2లో..

## కెనడాను 'దరిద్రగొట్టు దేశం'గా అభివర్ణించిన ట్రంప్

- కెనడాపై మరోసారి ధ్వజమెత్తిన ట్రంప్
- కెనడాతో వేగలేమని వెల్లడి
- కెనడాకు ఏటా 200 బిలియన్ డాలర్లు ఇస్తున్నామని స్పష్టీకరణ
- అందుకే కెనడాను 51వ రాష్ట్రం అంటున్నామని వివరణ



పెన్ పవర్ డెస్క్: ట్రేడ్ వార్ కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ దేశం "అత్యంత దరిద్రగొట్టు దేశాలలో ఒకటి" అని ఆయన అభివర్ణించారు. ఒక ఇంటర్వ్యూలో, ఇతర దేశాలతో పోలిస్తే కెనడా పట్ల ఎందుకు కఠినంగా ఉంటున్నారని ప్రశ్నించగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ప్రతి దేశంతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధాలు కలిగి ఉంటానని, కానీ కెనడాతో వ్యవహరించడం చాలా కష్టమని,

వివరాలు 2లో..

# స్మితా సభర్వాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌కు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నోటీసులు జారీ చేయడానికి సిద్ధమైంది. విశ్వవిద్యాలయం నుంచి వాహన అద్దెకు తీసుకున్న నిధులపై ఆడిట్ శాఖ అభ్యంతరం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆమెకు నోటీసులు ఇవ్వాలని విశ్వవిద్యాలయ అధికారులు నిర్ణయించినట్లు సమాచారం.వాహన అద్దె కింద తీసుకున్న నిధులను తిరిగి చెల్లించాలని రెండ్రోజుల్లో ఆమెకు అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. 2016 నుంచి 2024 మార్చి మధ్య కాలంలో సీఎంవో అదనపు కార్యదర్శి హోదాలో ఆమె 90 నెలలకు గాను వాహన అద్దె కింద రూ. 61 లక్షలు తీసుకున్నారు. న్యాయ నిపుణుల సూచనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు.

వివరాలు 2లో..

- విశ్వవిద్యాలయం నుంచి వాహన అద్దెకు నిధులు తీసుకోవడంపై ఆడిట్ శాఖ అభ్యంతరం
- వాహన అద్దె కింద తీసుకున్న నిధులు తిరిగి చెల్లించాలని నోటీసులు జారీ చేయనున్నట్లు సమాచారం
- సీఎంవో అదనపు కార్యదర్శి హోదాలో రూ.61 లక్షలు తీసుకున్న స్మితా సబర్వాల్

## ఎడిటర్ వ్యూ

# అస్ట్రోనట్స్ సేఫ్ ల్యాండ్

**పూర్తిగా కోలుకోవడానికి 6 నెలల టైమ్**

వ్యోమనౌక మొరాయించడంతో తొమ్మిది నెలలుగా అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భువిపై సురక్షితంగా అడుగుపెట్టారు.. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి మంగళవారం తిరుగుప్రయాణం అయిన సునీతా విలియమ్స్, విల్మోర్ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27కి ఫ్లోరిడా తీరంలో సేఫ్ గా ల్యాండ్ అయ్యారు.. డ్రాగన్ వ్యోమనౌక సముద్ర తీరంలో ల్యాండ్ అవ్వగానే.. సహాయ బృందాలు రంగంలోకి దిగి.. క్రూ డ్రాగన్‌ను వెలికితీస్తాయి. ఆ తర్వాత ఆస్ట్రోనాట్‌లను స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్' క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు.. ఊహించని సవాళ్లు, చారిత్రాత్మక క్షణాలతో నిండిన ఈ మిషన్ సేఫ్ గా ముగియడంతో ఆనందం వెల్లివిరిసింది. 286 రోజుల తర్వాత సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లు సురక్షితంగా పుడమిని చేరినట్లు నాసా ప్రకటించింది..ఫ్లోరిడా తీరంలో స్పేస్‌ఎక్స్ క్రూ-9 మిషన్ భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించిన క్షణాలను నాసా టీవీ, యూట్యూబ్, ఔయాం+లో లైవ్ ప్రసారం చేసింది.. దివి నుంచి భువికి చేరిన వారిలో సునీతా విలియమ్స్, విల్మోర్‌తో పాటు స్పేస్‌ఎక్స్ క్రూ-9 వ్యోమగామి నిక్ హేగ్, రష్యన్ వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ ఉన్నారు.వ్యోమగాముల జీవితం ఓ సాహసం. అంతరిక్షంలోకి వెళ్లడమే ఓ సాహసం అయితే అక్కడ వాతావరణాన్ని తట్టుకుని నిలబడటం, తిరిగి భూమిపైకి వచ్చిన తర్వాత ఈ వాతావరణంలోకి మారే సమయంలో వారి జీవన గమనం అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటుంది.అలాంటిది పలుమార్లు అంతరిక్షయానం చేసిన సునీతా విలియమ్స్ గతంలో చాలా సార్లు ఇలాంటి అనుభవాలను ఎదుర్కొన్నారు. అయితే ఈసారి ఆమెకి మరో పెద్ద సవాల్ ఎదురైంది. దాదాపు 9 నెలలపాటు అంతరిక్షంలో అక్కడి వాతావరణానికి అలవాటు పడిన ఆమె రేపటి నుంచి భూమి వాతావరణానికి అడ్జస్ట్ కావాల్సి ఉంటుంది.వ్యోమగాములు శారీరకంగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటారు, మానసికంగా కూడా మరిన్ని సవాళ్లను వారు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ. స్పేస్ లో వారు ఉన్న ఆ కాస్త ప్లేస్ లోనే ఒంటరిగా జీవితం గడపాల్సి ఉంటుంది. అంతరిక్ష కేంద్రంలో మరో వ్యక్తి తోడు ఉన్నా కూడా ఇరుగు పొరుగుతో మాట్లాడినట్టు అక్కడ కబుర్లు, కాలక్షేపానికి చోటు ఉండదు. అందుకే నిరంతరం తమ శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ తిరిగి భూమిపైకి వెళ్లే సమయం వరకు ఆరోగ్యంగా ఉంటూ సమయం కోసం వేచి చూస్తుంటారు వ్యోమగాములు. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ కాబట్టి.. దానికి తగ్గట్టే వారి జీవన విధానం మారిపోతుంది. ముఖ్యంగా గురుత్వాకర్షణ శక్తి లేకపోవడం వల్ల మానవ శరీరంలో కండరాలు ఇబ్బంది పడతాయి. వాస్తవంగా గురుత్వాకర్షణ శక్తి ఉంటే కండరాలకు పని ఉంటుంది. అది లేకపోవడం వల్ల కండరాలు ఎక్కువ కష్టపడాల్సిన అవసరం లేదు. ఒకరకంగా ఈ స్థితి కండరాల క్షీణతకు దారి తీస్తుంది.అంతరిక్షంలో మానవ శరీరంలోని ఎముకలు తమ ద్రవ్యరాశిని 1 నుంచి 2 శాతం కోల్పోతాయి. ఆస్టియో పోరోసిస్ లాగా ఎముకలకు నష్టం జరుగుతుంది. ఎముకల సాంద్రత తగ్గుతుంది, వాటిల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత ఆ నష్టం నుంచి కోలుకోడానికి వారికి సరైన వ్యాయామం అవసరం. పూర్తిగా కోలుకోడానికి కనీసం 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని అంచనా.అంతరిక్షం నుంచి భూమిపైకి వచ్చిన తర్వాత హృదయ స్పందనలు, రక్త సరఫరా వంటి వాటిల్లో కూడా సమతుల్యత లోపించే ప్రమాదం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత వ్యోమగాములకు తరతిరగడం వంటివి సహజం. దీన్ని నివారించేందుకు వారికి రోజుల తరబడి బెడ్ రెస్ట్ అవసరమని చెబుతుంటారు వైద్యులు. తిరిగి వారు సాధారణంగా నడవడం, ఇతర పనులు చేసుకోడానికి తగిన సమయం ఇస్తారు.అంతరిక్ష కేంద్రంలో రక్తంతోపాటు శరీరంలోని ఇతర ద్రవాల ప్రవాహం ఎక్కువగా తలవైపునకు ఉంటుంది. అందుకే వ్యోమగాములకు ముఖాల వాపు సహజ లక్షణం. వారు భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత రక్తపోటులో అసహజ మార్పులు కనిపించవచ్చు. వారు పడుకొని ఉంటే రక్తపోటు సాధారణ స్థాయిలో ఉంటుంది. నిలబడితే మాత్రం రక్తపోటు తక్కువగా ఉండే ప్రమాదం ఉంది.అంతరిక్ష కేంద్రంలో బ్యాక్టీరియా, వైరస్ లకు చోటు ఉండదు కాబట్టి శరీరంలో ఉండే రోగ నిరోధక వ్యవస్థ కూడా పూర్తిగా చప్పబడి ఉంటుంది. భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత దాని అవసరం ఎక్కువగా ఉంటుంది. అయితే అప్పటికే బలహీన పడిన రోగనిరోధక వ్యవస్థ తిరిగి పూర్తిస్థాయిలో పనిచేయడానికి, శరీరానికి రక్షణ కవచంలా ఉండటానికి ఎక్కువ సమయం పట్టొచ్చు. అంతరిక్షంలో రేడియేషన్ ప్రభావానికి ఎక్కువగా శరీరం గురవుతుంది. భూమిపైకి తిరిగొచ్చిన తర్వాత ఆ ప్రభావం పూర్తిగా ఉండదు కాబట్టి దానికి తగినట్టు శరీరం సర్దుబాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.వ్యోమగాములకు దృష్టి సమస్యలు కూడా సహజం. అంతరిక్షంలో ఎక్కువరోజులు గడిపి భూమిపైకి వచ్చిన తర్వాత కంటి సమస్యలు ఎదురవుతాయి. ఇవి దీర్ఘకాలికంగా వారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. స్పేస్ ఫ్లైట్ అసోసియేటెడ్ న్యూరో ఓక్యులర్ సిండ్రోమ్ వ్యోమగాముల్ని ఇబ్బంది పెడుతుంది.శారీరక సమస్యలు ఒక ఎత్తు అయితే, మానసిక సమస్యలు మరో ఎత్తు. అంతరిక్షంలో నెలల తరబడి ఒంటరిగా జీవనం సాగించిన వ్యోమగాములు, భూమిపైకి చేరుకోగానే రోజువారీ జీవితాన్ని గడిపేందుకు ఇబ్బంది పడతారు. ఈ సమయంలో వారికి మానసిక వైద్య నిపుణుల మద్దతు, కౌన్సెలింగ్ అవసరం. కుటుంబ సభ్యులు కూడా వారి మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని వారికి సహకరించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో తీవ్ర ఒత్తిడి, నిరాశకు వ్యోమగాములు గురవుతారని అంచనా. ఆ ఒత్తిడిని కూడా వారు జయించాల్సి ఉంటుంది.

## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య

# కీలక ఒప్పందం...

- మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది. వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు. కాగా, గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు. డేటా ఆధారిత ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రశంసించారు. "మా భాగస్వామ్యం యొక్క సామర్థ్యం ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తక్కువ ఖర్చుతో, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన రోగ నిర్ధారణలు, వైద్య పరికరాలను అందించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు" అని బిల్ గేట్స్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను

# ప్రోత్సహిస్తాం

- మొదటి పేజీ తరువాయి

కోరడం జరిగింది. వారికి 50 ఎకరాల భూమి ఉంది. 4,75,278 చ.అడుగుల బిల్టప్ ఏరియా ఉంది. సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేటర్ సెంటర్స్ ఉన్నాయి. 11 యూజీ, పీజీ కోర్సులు ఉన్నాయి. సుమారు 700 మంది సిబ్బంది ఉన్నారు. 9,200 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సొసైటీ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. వీవీఐటీని వీవీఐటీయూగా మార్చాలని కోరారు. అది కూడా 2016 యాక్ట్ కింద కన్వర్ట్ చేయాలని కోరారు. ఈ యాక్ట్ గ్రీన్ ఫీల్డ్ అంటే కొత్త యూనివర్సిటీ, మరొకటి బ్రౌన్ ఫీల్డ్.. అంటే కన్వర్షన్. వీవీఐటీ కన్వెర్షన్ కింద బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీ గా గుర్తించాలని కోరడం జరిగింది. యూనివర్సిటీ ఎప్పుడు వచ్చినా చట్టసభల్లో యాక్ట్ కింద సవరణ చేసి యూనివర్సిటీ పేరును ఇంక్లూడ్ చేయాల్సిన అవసరం ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

# సునీతా విలియమ్స్... మీరు పట్టుదల అంటే ఏంటో చూపించారు

- మొదటి పేజీ తరువాయి

ప్రధాని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "తిరిగి స్వాగతం క్రూ9. మిమ్మల్ని భూమి చాలా మిస్ అయింది. సునీతా విలియమ్స్, క్రూ9 వ్యోమగాములు మరోసారి పట్టుదల అంటే ఏమిటో మనకు చూపించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది. అంతరిక్ష అన్వేషణ అంటే మానవ సామర్థ్యాన్ని మించి సరిహద్దుల్ని దాటుకుని వెళ్లడం, కలల్ని నిజం చేసుకునే ధైర్యాన్ని కలిగి ఉండటం. సునీత ఒక ఐకాన్. తన కెరీర్ అంతటా స్ఫూర్తిని ప్రదర్శించారు. వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారందరినీ చూసి మేము చాలా గర్వపడుతున్నాం. కచ్చితత్వం, అభిరుచి, సాంకేతికత, పట్టుదల కలిస్తే ఏం జరుగుతుందో వారు చూపించారు"అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగింది

- మొదటి పేజీ తరువాయి

వ్యవసాయం, ఉద్యోగ ఉపాధి కల్పన తదితర కీలక రంగాల్లో సేవలను మెరుగుపర్చడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగానికి ఉన్న అవకాశాలను చర్చించామని చంద్రబాబు వివరించారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 విజన్ ను సాకారం చేసేందుకు ఏపీ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని... ఈ లక్ష్యాన్ని సాధించడంలో, ఏపీ ప్రజల సాధికారతను పెంచడంలో గేట్స్ ఫౌండేషన్ తో భాగస్వామ్యం

కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పురోగతి కోసం తమ సమయం, ఆలోచనలు, మద్దతు ఇస్తున్నందుకు బిల్ గేట్స్ కు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

# చంద్రబాబు, లోకేశ లకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎన్డీయే పక్షాల నాయకులు, శ్రేయోభిలాషులు, సినీ పరిశ్రమ మిత్రులు తమకు శుభాకాంక్షలు తెలిపారని... ఈ సందర్భంగా వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత శక్తిమంతంగా ఎదగడంతో పాటు, సామాన్యుల గొంతుకగా పనిచేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలు, జాతీయ సమైక్యత లక్ష్యంగా మరింత బాధ్యతగా వ్యవహరిస్తుందని ఆయన వివరించారు.'జయకేతనం' బహిరంగ సభ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క జనసేన నాయకుడికి, జన సైనికులకు, వీర మహిళలకు పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వేదికపై కనిపించకపోయినా ఎంతో మంది కార్యకర్తలు ఈ వేడుక కోసం తెర వెనుక ఎంతో శ్రమించారని, వారి సహకారం వెలకట్టలేనిదని ఆయన అన్నారు.అంతేకాకుండా, ఈ వేడుకను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడానికి సహకరించిన పోలీసు శాఖకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర పోలీసు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధికార యంత్రాంగం, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సహకారానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్,

తర శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, వివిధ జిల్లాల నాయకులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులకు, వైద్య సేవలు అందించిన డాక్టర్ సెల్ బృందానికి, వాలంటీర్లకు, మీడియా సిబ్బందికి, జనసేన శతఘ్ని బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన సాంస్కృతిక విభాగం, ఫుడ్ కమిటీ, స్టేజ్ డెకరేషన్ బృందం, పారిశుద్ధ్య సిబ్బందికి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సభకు స్థలం ఇచ్చిన దాతలకు, పారిశుద్ధ్య సేవలు అందించిన సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బందికి, తన వ్యక్తిగత భద్రతా సిబ్బందికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# వైసీపీకి బిగ్ షాక్: ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా..

- మొదటి పేజీ తరువాయి

మర్రి రాజశేఖర్ బుధవారం ( మార్చి 19 ) పార్టీకి రాజీనామా చేశారు. రాజశేఖర్ రాజీనామాతో వైసీపీలో అసంతృప్తుల సంఖ్య ఐదుకు చేరింది. ఇప్పటికే ఎమ్మెల్సీలు పోతుల సునీత, కల్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణలు రాజీనామా చేయగా.. వీరి బాటలోనే మర్రి రాజశేఖర్ కూడా పార్టీకి గుడ్ బై చెప్పారు. మరి, వైసీపీకి రాజీనామా చేసిన రాజశేఖర్ ఏ పార్టీలో చేరతారన్నది వేచి చూడాలి.

## కెనడాను 'దరిద్రగొట్టు దేశం'గా అభివర్ణించిన ట్రంప్

- మొదటి పేజీ తరువాయి

కెనడా పరమ చెత్త దేశాల్లో ఒకటిగా అనిపిస్తుందని విమర్శించారు. కెనడాను 51వ రాష్ట్రంగా ఎందుకు పేర్కొంటున్నదీ కూడా ట్రంప్ వివరించారు. కెనడాకు అమెరికా ఏటా 200 బిలియన్ డాలర్లు సబ్సిడీ ఇస్తోందని స్పష్టం చేశారు. అందుకే కెనడాను కూడా రాష్ట్రం అంటున్నామని వెల్లడించారు. అయితే, కెనడా తమకేమీ అవసరం లేదని, వారి కలప, శక్తి వనరులు, ఆటోమొబైల్స్ కూడా అక్కర్లేదని ఆయన స్పష్టం చేశారు.

ఇటీవల మార్క్ కార్నీ కెనడా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ట్రంప్ వ్యాఖ్యలపై కార్నీ స్పందిస్తూ, ట్రంప్ తన నోటి దురుసు వ్యాఖ్యలను ఆపితేనే చర్చలకు సిద్ధమని తేల్చి చెప్పారు.

# హైడ్రాపై మరోసారి తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

పేదల నిర్మాణాలను కూల్చితే ప్రయోజనం లేదని పేర్కొంది.మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దారు ఇచ్చిన నోటీసులపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం దుర్గం చెరువు, మియాపూర్ చెరువులలోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచిదేనని, కానీ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని హైకోర్టు పేర్కొంది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించింది.

# మర్రి రాజశేఖర్ రాజీనామా వెనక్కి తీసుకోవాలని కోరిన బొత్స

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ నుంచి తాజాగా మరో వికెట్ పడింది. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వైసీపీకి రాజీనామా చేశారు. పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. దీనిపై శాసనమండలిలో విపక్షనేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందించారు. రాజీనామా ఉపసంహరించుకోవాలని మర్రి రాజశేఖర్ ను కోరారు. అయితే మర్రి రాజశేఖర్... బొత్స విజ్ఞప్తికి స్పందించలేదని తెలుస్తోంది.వైసీపీకి ఇటీవల కాలంలో నలుగురు ఎమ్మెల్సీలు దూరమయ్యారు. ఇప్పుడు మర్రి రాజశేఖర్ రాజీనామాతో ఆ సంఖ్య ఐదుకి పెరిగింది. పోతుల సునీత, జయమంగళ వెంకటరమణ, బల్లి కల్యాణచక్రవర్తి, కర్రి పద్మశ్రీ వైసీపీకి రాజీనామా చేయడం తెలిసిందే. చిలకలూరిపేట వైసీపీ ఇన్చార్జిగా మాజీ మంత్రి విడదల రజనిని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. రజని నియామకం తర్వాత మర్రి రాజశేఖర్ వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు.

# కలెక్టర్ నిర్ణయం కోసం ఎదురుచూపు

**బడ్జెట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటుపై కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా కోరడమైనది**

**నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 19** :మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ యొక్క బడ్జెట్ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.2025 - 26 ఆర్థిక సంవత్సరం సంబంధించి ప్ర త్యేక బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయాలని మార్చి 15వ తేదీన విశాఖ జిల్లా కలెక్టర్ కు విన తి సమర్పించామని ఆయన ఇ%శీ%తవరకు ఎటు వంటి నిర్ణయం తీసుకోలేదని ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ జరుగుతున్నందున మార్చి 22, 29 తేదీల్లో శాసనసభకు మరియు పార్లమెంటుకు సెలవు ఉన్నందున శాసనసభ్యులు, పార్లమెం టు సభ్యులు నగరంలో ఉంటారని, ఆ సమ యంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జీవీఎంసీ ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయాలని, ఆయన నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని మేయర్ తెలిపారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్





**దర్శనం అనంతరం దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలన**

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 19** : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం సింహాచలం, శ్రీ స్వామివారిని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి అధికారి కె .సుబ్బారావు ఆలయ స్థానాచార్యులు టి.రాజగోపాల్, ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు వేద పండితులు నాదస్వర వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా స్వామివారి కప్పస్తంభం ఆలింగనం, బేడా మండపం ప్రదక్షణ, స్వామివారి గర్భగుడి దర్శనం, అనంతరము అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు, తదుపరి నాదస్వర వేదమంత్రాలతో వేద ఆశీర్వచనము అందుకున్నారు. అనంతరము

ప్రసాద్ స్కీమ్ లో భాగంగా సింహాచలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. సుమారు రూ.54 కోట్ల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, క్యూ కాంప్లెక్స్, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్, పార్కుల అభివృద్ధి పనులు ప్రస్తుతం జరుగుతుండగా వాటిని పరిశీలించిన ఆయన అధికారులకు తగిన సూచనలు చేశారు. నిర్ణీత కాలంలో పనులను పూర్తి చేసి, ఏప్రిల్ 30న జరగబోయే చందనోత్సవం నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కొండపై భాగంలో జరుగుతున్న కల్యాణ మండపం, క్యూ కాంప్లెక్స్ సమీపంలోని బస్టాండ్ ఆధునికీకరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. టూరిస్టు ఇన్ఫర్మేషన్ సెంటర్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను చూసిన ఆయన మరింత వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని టూరిజం డిపార్ట్మెంట్ వారికి సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, త్వరలోనే ఈ సేవలన్నీ వారికి అందుబాటులోకి వచ్చేలా చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. అభివృద్ధి ప్రాజెక్టులు, ఆధునికీకరణ పనుల గురించి దేవస్థానం ఈవో సుబ్బారావు కలెక్టర్ కు వివరించారు. సింహాచలం దేవస్థానం మ్యాప్ సాయంతో ఎక్కడెక్కడ ఏయే పనులు చేపడుతున్నారో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు క్షుణ్ణంగా తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతి గురించి, చేపట్టబోయే పనుల గురించి వివరాలు వెల్లడించారు. వీరితో ఈ ఈ బండారు రాంబాబు సహాయకారి నిర్వహణాధికారి ఆనంద్ కుమార్ డిఈ సూరిబాబు ఏఈలు తదితరులు ఉన్నారు.





# మా మాటే శాసనం.. గిది ఫైనల్..

- రాష్ట్రమంత్రి ఇలాకాల్లో గెద్దల మోత.
- గెద్దలపాడు లో ఇంకా నడుస్తున్న చెరువుగట్టు రాజకీయం.
- తరాలు మారిన తలరాతలు మార్చేది వారే.
- అక్కడ నో పోలీస్.. నో కోర్టు.. నో..ఎమ్మెల్యే.. నో.. ఎంపీ.
- మేము చెప్పేదే వేదం... మేము చెప్పేది రాజ్యాంగం.



**సంతబొమ్మాళి, పెన్ పవర్, మార్చి 19.** అప్పుడెప్పుడో సినిమాల్లో చూశాం. మళ్లీ ఇప్పుడు బొమ్మాలి తీర ప్రాంతాల్లో చూస్తున్నాం.మేమేం చెప్తే అదే న్యాయం. మేమేం చెప్తే ఆదే ధర్మం. వివరాల్లోకి వెళ్తే సంతబొమ్మాలి మండలం లో తీర ప్రాంతమైన గెద్దలపాడు లో గ్రామ పెద్దలు ఏది చెబితే అక్కడ అదే జరిగి తీరాలి. నో పోలీస్.. నో కోర్ట్.. అక్కడ వారు చెప్పిందే వేదం. వారు చెప్పిందే శాసనం. మంచైనా చెడైనా.. వ్రాంగ్ గైన.. రైట్ ఐన, వారు చెప్పిందే ఫైనల్. వివరాల్లోకి వెళ్తే గత కొద్దిరోజులుగా గెద్దలపాడు ఆశ వర్కర్ చంద్రమ్మ 2014 నుంచి ఆశ వర్కర్ గా పనిచేయడం అందరికీ తెలిసినదే. కానీ ఈ మధ్యనే గెద్దలపాడు గ్రామస్తులు ఆమెను బహిరంగంగా మీరు వద్దు. మాకు డబ్బే ముద్దు అంటూ తీర్మానం ఇచ్చారు ఈ గెద్దలపాడు గ్రామస్తులు. ప్రభుత్వ ఆచరణలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్క ప్రభుత్వ మరియు ఔట్సోర్సింగ్ పోస్టులకు లక్షల్లో డిమాండ్ చేస్తూ సొమ్ము చేసుకుని వివరాలడిగితే గ్రామ అభివృద్ధి కోసం అని చెబుతూ పాత సినిమాలు జ్ఞాపకాలు గుర్తు చేస్తున్నారు. ఎక్కడా లేని విధంగా కొత్త కొత్త ఆచరణలతో అటు అమాయకులతో ఇటు ప్రభుత్వ ఉద్యోగులతో ఆడుకుంటున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి, అధికారులు ఒక అడుగు ముందుకు వేసి చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని గ్రామస్తులకి, ప్రజలకి అండగా ఉండాలని కోరుకుంటున్నారు.

# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు.

**పట్టించుకోని పంచాయితీ అధికారులు.**

**డుంబ్రిగుడ పెన్ పవర్ మార్చి 19:** మండల కేంద్రంలోని వీధుల్లో ఏర్పాటు చేసిన వీధిదీపాలు మిట్ట మధ్యాహ్నం కూడా వెలిగి ఉంటున్నాయి. వీధి దీపాలు అంటే రాత్రుల్లో వెలగాలి కానీ ఇక్కడి మండల కేంద్రంలో మాత్రం 24 గంటలు వెలిగి ఉంటున్నాయి. ఒకవేళ వీధి బల్బులు వెలగకపోతే వెంటనే వేరే బల్బులు అమర్చే అవకాశం ఉండదు. దీంతో రాత్రుల్లో చిమ్మ చీకటిగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రాత్రులలో చిమ్మ చీకటిగా ఉంటుండడంతో ఇరుగు పొరుగు గృహాలకు వెళ్లడానికి స్థానిక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి పంచాయతీకి సచివాలయ పరిధిలో లైన్మెన్లు ఉన్నప్పటికీ ఇక్కడి మండల కేంద్రంలో మాత్రం వీధి దీపాలు నిర్వహణకు చర్యలు తీసుకోవట్లేదని స్థానికులు అంటున్నారు. తక్షణమే సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి వీధి దీపాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# విలేకరుల సమావేశంలో పాల్గొన్న పేడాడ రమణకుమారి

**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 19 :** విశాఖపట్నం, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్లో మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు రవి రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు గండి రవికుమార్, 51వ వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ, జిల్లా అధికార ప్రతినిధి పళ్ల దుర్గ, మల్లేశ్వరి, పీలా ప్రేమకిరణ్,ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.



# నారా లోకేష్ కు మీసేవ ఆపరేటర్లు పాలాభిషేకం

**విశాఖపట్నం పెన్ పవర్,మార్చి19:** గత ఐదు సంవత్సరాలుగా మీసేవ నిర్వహణ నిర్వహణలో మనుగడ లేక నానా ఇబ్బందులు పడుతున్న మీసేవ నిర్వాహకులకు అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కుటుంబాల భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు బుధవారం సాయంత్రం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర మీ సేవ నిర్వాహకులు ఆదేశాల మేరకు విశాఖ మీసేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మీసం నిర్వాహకులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వ హయంలో మీసేవ కేంద్రాలు జీవం పోసుకున్నాయో మళ్లీ అదే ప్రభుత్వం కొన ఊపిరితో ఉన్న మీ సేవకు ప్రాణం పోశారని అన్నారు. యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చిన నారా లోకేష్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.విశాఖ మీసేవ అసోసియేషన్ అధ్యక్షురాలు రొంగలి గంగాభవాని, సహాయ కార్యదర్శి మల్ల మోహన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చందు రూపా విజయ లలిత తదితరులు పాల్గొన్నారు



# సామాజిక ఆరోగ్య కేంద్రానికి డి. ఎం.అండ్.హెచ్ ఓ. పరిశీలన.





**గుమ్మలక్ష్మీపురం 19, మార్చి పెన్ పవర్.** మండల కేంద్రంలో గల భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి పార్వతీపురం మన్యం జిల్లా, డి.ఎం. %&% హెచ్. ఓ డాక్టర్ భాస్కరరావు, మరియు జిల్లా ప్రోగ్రాం అధికారి జగన్మోహన్రావు బుధవారం నాడు పరిశీలించారు.

ఈ సందర్భంగా డీ. ఎం.%జ% హెచ్.ఓ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జ్వరాలు సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా భద్రగిరి సి. హెచ్.సి లో ఉన్న రోగులను పరిశీలిస్తూ వైద్య సేవలు సకాలంలో అందుతున్నాయా లేదా అని రోగులకు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా, వైద్య సిబ్బందితో మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల, ఎస్. కె పాడు గ్రామంలో నిర్వహించిన ఎఫ్.డి. పి( ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం) 104 మెడికల్ క్యాంపును పరిశీలించి, ఓపి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు:- డాక్టర్ త్రివేణి, డాక్టర్ రమ్య, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ రవికుమార్, సూపర్వైజర్:- వెంకటరావు మరియు స్టాఫ్ నర్స్ లు, తదితర వైద్య పాల్గొన్నారు.

# తమ్ముంగుల తలుపులమ్మతల్లి తీర్థ మహోత్సవం.

**ఉత్సవ కమిటీ చైర్మన్, సర్పంచ్ లక్ష్మయ్య.**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 19 :** ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు తమ్ముంగుల గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ తలుపులమ్మ తల్లి తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తలుపులమ్మ తల్లి ఉత్సవ కమిటీ చైర్మన్ సర్పంచ్ లక్ష్మయ్య అన్నారు. తీర్థ మహోత్సవంలో ఎక్కడ ఎటువంటి ఆవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవ కమిటీ చర్యలు చేపట్టడమే కాకుండా అదేవిధంగా గతం కంటే ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తామని అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ తీర్థ మహోత్సవంలో ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి పది గంటల వరకు కుంకుమ పూజ, హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు విజయనగరం వారిచే సినీ డూప్స్, ద్వితీయ రోజు సూర్య అబ్బాయి ఈవెంట్స్, తృతీయ రోజు వంటి ఈవెంట్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులతో పాటు ప్రేక్షకులు తీర్థ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. తీర్థ మహోత్సవంలో ఉత్సవ కమిటీ సభ్యులు నియమించడం జరిగింది.



## నేడు దారకొండ ధారాలమ్మ ఆలయాన్ని దర్శించనున్న ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 19:**పాడేరు శాసనసభ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్స్య రస విశ్వేశ్వర రాజు మార్చి 20వ తేదీన గూడెం కొత్త వీధి మండలంలోని దారకొండ ధారలమ్మ తల్లి ఆలయాన్ని దర్శించనున్నారు. అక్కడనుండి దారకొండ గ్రామంలో పర్యటించనున్నారు. కావున మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీపీ,జడ్పిటిసి,రాష్ట్ర మరియు జిల్లా నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు,ఎంపీటీసీలు, సర్పంచులు,వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి..



**కురుపాం, పెన్ పవర్, మార్చి - 19,** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ భాస్కర్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి సరిపడే మందులు అన్ని ఉన్నాయా లేవా అని వైద్య అధికారిణి ప్రజ్ఞా ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో డెలివరీలు ఎన్ని అవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.

చికిత్స కోసం వచ్చిన వారితో మాట్లాడి వాళ్లకి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు, అలాగే వచ్చిన వాళ్ళ అందరకి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు.

వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రోగులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి జగన్ మోహన్ రావు వైద్యాధికారిని డాక్టర్ ప్రజ్ఞ, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ యం లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు సుమచిత స్థానం...

- విభేదాలకు,పంతాలకు దూరంగా ఉండాలి....
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి...
- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర......




**నాతవరం పెన్ పవర్ (మార్చి 19):** జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసైనికులు పని చేయాలని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీపీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర పిలుపునిచ్చారు.నాతవరంలో మంగళవారం సాయంత్రం పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ అధ్యక్షతన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతీ జనసైనికులు పని చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారం అందరు నడుచుకోవాలని చెప్పారు. విభేదాలకు,పంతాలకు దూరంగా ఉండాలన్నారు. పార్టీ కోసం పని చేస్తున్న ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రగడ కృష్ణబాబు, గొంప కృష్ణకుమార్,బైన మురళీ,గుడివాడ అసన్ కుమార్,వర్రే నరసింహం, మంగళా భాస్కరరావు,పొన్నం పోతురాజు,ఈరుడు బద్రి, చినరాజు,జిల్లా అశోక్ తదితర జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబరు నేరాల్లో దర్యాప్తు చేపట్టుటే లక్ష్యంగా

# సైబరు నేరాలను చేధించేందుకు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

- సాంకేతిక పరిజ్ఞానాన్ని ,నైపుణ్యాలను ప్రత్యేక శ్రద్ధతో మెరుగుపర్చు కోవాలన్న జిల్లా ఎస్పీ
- సైబరు మోసానికి గురైన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విజయనగరం మార్చి 19.** :సైబరు నేరాలను నియంత్రించేందుకు, ఆయా కేసుల్లో దర్యాప్తు చేసేందుకు అవసరమైన సాం కేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని మెరుగుపర్చు కోవాలని వివిధ పోలీసు స్టేషన్లులో కంప్యూటరు ఆపరేటర్లగా పని చేస్తున్న కానిస్టేబుళ్ళుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 19న పిలుపునిచ్చా రు. సైబరు నేరాల్లో దర్యాప్తు చేపట్టుటే లక్ష్యంగా కంప్యూటరు పరిజ్ఞానంను మరింత మెరుగు ప ర్చేందుకు పోలీసు కానిస్టేబుళ్ళుకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలమం లో నిర్వహించారు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సైబరునేరాలు, మోసాలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ తరహా నేరాలను నియంత్రించుట లేదా నమోదై న కేసుల్లో దర్యాప్తు చేపట్టుటకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతీ పోలీసు అధికారి మెరుగుపర్చుకోవాలన్నారు. ఎవరైతే సైబరు నేరాలను చేధించుటలో సమర్ధవంతంగా విధు లు నిర్వహిస్తారో తప్పనిసరిగా వారికి పోలీసు శాఖలో ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. కావున, ప్రతీ పోలీసు ఉద్యోగి సైబరు నేరాలను చేధించుటలకు అవసరమైన పరిజ్ఞానాన్ని, సాం కేతికతను,నైపుణ్యాన్ని ప్రత్యేక శ్రద్ధతో మెరుగు పర్చుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొంటే సాధారణ నేరా ల్లో మాదిరిగానే సైబరు నేరాలను కూడా చేధిం చవచ్చున్నారు. సైబరు నేరం జరిగిన వెంటనే బాధితులు1930కు ఫిర్యాదు చేసే విధంగా చూ డాలన్నారు. ఫిర్యాదు అంశాలను ముందు గా పరిశీలించి, అది ఏ తరహా నేరమో గుర్తించాల న్నారు. నేరం జరిగిన తీరును తెలుసుకొని, బాధితులను విచారణ చేసిన తరువాత, నేరం కు సంబంధించిన ఆధారాలను, డాక్యు మెంట్లు ను తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బాధితుడి బ్యాంకు స్టేటుమెంటును పరిశీలించి,నేరంకు పాల్పడిన మోసగాడి బ్యాంకు అకౌంటుకు నగ దు ఏవిధంగా బదిలీ అయ్యింది, అక్కడ నుండి ఇంకేమైనా అకౌంట్స్కునగదు బదిలీ జరిగిందా? లేదా? అన్న విషయాలను గుర్తించాలన్నారు. ఇలా గుర్తించిన బ్యాంకు లావాదేవీలను ఫ్రీజ్ చేసేందుకు సంబంధిత విభాగాలకు ఎటువంటి ఆలస్యం చేయకుండా ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలన్నారు. నేరం జరిగిన గోల్డెన్ అవర్స్ లో ఫిర్యాది 1930కు రిపోర్టు చేస్తే, సైబరు మోసగా డి బ్యాంకు లావాదేవీలను నియంత్రించేందుకు ఉత్తర. ప్రత్యుతర్తరాలు సకాలంలో జరిపితే కో ల్పోయిన నగదును తిరిగి బాధితుడికి ఇప్పిం చే అవకాశం ఉంటుందన్నారు. కావున, సైబరు నేరం జరిగిన వెంటనే స్పందించి, 1930 కు సకాలంలో బాధితులు ఫిర్యాదు చేసే విధంగా చూడాలని శిక్షణకు వచ్చిన కానిస్టేబుళ్ళుకు జిల్లా ఎస్పీ సూచించారు. అదే విధంగా మొ బైల్స్ పోగొట్టుకున్నామని పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదులపట్ల కూడా సానుకూలంగా వ్యవహరించాలన్నారు. వారు ఇచ్చే ఫిర్యాదు లను గూగుల్ ఫారంలో పూర్తి చేసి, సైబర్ సెల్ కి పంపాలని వివిధ పోలీసు స్టేషన్లు నుండి వచ్చిన కంప్యూటరు ఆపరేటర్లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో సైబరు అండ్ సోషల్ మీడియా సెల్ సిఐ బి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు,కంప్యూటరు నిపుణులు రామ రాజు, కే.ప్రసాద్, జగదీష్ మరియు ఇతర పోలీ సు సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డ్ లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బోండా



**గాజువాక: పెన్ పవర్, మార్చి 19**:గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో జరుగుతున్నా అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కణితి గవర వీధి మరియు పాతవాళ్లపూడి ఎస్సీ కాలనీలో ఎప్పటినుంచో నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని రెండు నెలల క్రితం 19 లక్షల వ్యాయామంతో శంకుస్థాపన చేసి నీటి పైపు సామర్థ్యాన్ని పెంచే ఆలోచనలో భాగంగా కొత్త పైప్ లైన్ వేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది అప్పారావు, రమణ. పల్లా రాజు.కాంట్రాక్టర్, సిబ్బంది సత్యనారాయణ. పాల్గొన్నారు.

## సంపత్ వినాయక ఆలయం 16 వార్షికోత్సవ



**గాజువాక: పెన్ పవర్, మార్చి 19:** 72వ వార్డు అఫీష్యల్ కాలనీ శ్రీ సంపత్ వినాయక స్వామి దేవాలయము 16వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు 72వ వార్డు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో శ్రీ సంపత్ వినాయక ఆలయ అభివృద్ధి కమిటీ మరియు శ్రీనగర్ అఫీషియల్ కాలనీ వాసులు లక్ష్మణరావు, శ్రీనివాస్ రెడ్, మహాలక్ష్మి నాయుడు, శివ, రమణారెడ్డి, వెంకట్రావు, హనుమంతు, మాధవరావు, సురేష్, క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# శరభగుడలో దొంగలు పడ్డారు.





**అరకులోయ పెన్ పవర్ 19:**మండలంలో పెదలబుడు పంచాయతీ చివారి ప్రాంతం శరభ గూడలో దొంగతనాలకు పాల్పడుతున్న చిల్లరగాళ్ల బయ్యం ఆందోళనలో స్థానికులు అరకులోయ పట్టణా కేంద్రం చివరి ప్రాంతం శరభగూడ న్యూ కాలనిలో దొంగల భయ్యం ఎక్కువగా ఉన్నాయని స్తానిక గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.వివరాలు ఇలా వున్నాయి.అరకులోయ పట్టణం చివారు ప్రాంతం శరభ గుడలో సుమారు నెల రోజులుగా చిల్లర దొంగలు స్థానిక గ్రామస్తులకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నారని స్థానిక గ్రామస్తులు తెలుపుతున్నారు. గ్రామంలో చొరబడి ఇళ్ళల్లో ఎరువ్వరు లేని సమయాన అదునుచూసి తలుపులు కిటికీలు పగగొట్టి ఇంట్లొ చొరబడి కొన్ని విలువైన వస్తువులు దోచుకుంటున్నారని శరభ గూడ వసూలు నాగమణి, సిమోన్, సల్మాన్,రాంబాబు, రాకేష్, సత్యాయ మల్లిక్,కమల,అజయ్, సాయి,రవి,రాజు, బుదవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. స్థానికంగా పట్టణంలో నివసించే గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలో చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్నారని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లొ ఎవరు లేని సమయాన తలుపులు, కిటికీలు పగలగొట్టి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్, టేబుల్ ప్యాన్,కుర్చీలు, విద్యుత్ తీగలు, విద్యుత్ బల్బులు,కుర్చీలు, గ్యాస్ స్టోలు, గ్యాస్ బండలు, టీవీలు, కంచు బిందెలు, ప్లేట్లు, మంచం,బీరువా, డబ్బులు, పరుపులు,దొంగిలిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. దొంగతనానికి పాల్పడిన వారు అరకులోయ పట్టణంలో నివచ్చేవరుగా కొందరు స్థానికులు గుర్చించినట్టు శరభగూడ వసూలు ఆరోపిస్తున్నారు. దొంగలను కొంతమందిని గుర్తించామని వారికి త్వరలో పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి పోలీసులకు పట్టించి దొంగలకు దేహా శుద్ధి చేస్తామని స్థానిక శరభ గూడ వసూలు హెచ్చరిస్తున్నారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలో చొరబడి వీధి సందుల్లో మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని మద్యం సేవించిన మైకంలో ఇళ్లలో మనుష్యులు లేని సమయంలో చొరికి పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.

## లేటరైట్ తవ్వకాలపై కూటమి వైఖరి వెల్లడించాలి

-సిపిఎం డిమాండ్




**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 19) :** నాతవరం మండలం, సుందరకోట పంచాయితీ భమిడికలొద్దులో కూటమి ప్రభుత్వం ఎర్పడిన తరువాత లేటరైట్ తవ్వకాలకు సిద్దపడుతునట్లు పత్రికలలో కథనాలు వచ్చాయని, ప్రతిపక్షం లో ఉన్నప్పుడు లేటరైట్ తవ్వకాలు, అక్రమాలపై ప్రశ్నించిన కూటమి నేతలు నేడు స్పందించాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. అదికారంలో ఉన్న కూటమి నేతలు గిరిజనల మనుగడకి, అటవికి, పర్యావరణానికి ప్రమాదం తలపెట్టే లేటరైట్ తవ్వకాలను వ్యతిరేకించి ప్రజల పక్షాన నిలబడాలని కోరారు. బినామీల పేరున ఇచ్చి మైనింగ్ అనుమతులు రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. వైసిపి హయాంలో జరిగిన లైటరైట్ అక్రమ తవ్వకాలు వలన అడవిని, పర్యావణాన్ని నాశనం చేసి, అటవి, గిరిజన చట్టాలను ఉల్లంగించి కొట్లాది రూపాయల విలువ గల మైనింగ్ ను తరలించారు. ఇప్పుడూ అదే జరిగితే గత ప్రభుత్వానికి, ఇప్పుడున్న ప్రభుత్వానికి తేడా లేనట్టే. నేటికీ అబివృద్ధికి నోచుకొని గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, అబివృద్ధి చేయాలి. స్థానిక శాసనసభ సభ్యులు మరియు సభాపతి అయ్యన్నపాత్రుడు, ఎంపి సిఎం రమేష్ స్పందించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.

## మార్చి 26 న నాతవరం మండల సర్వసభ్య సమావేశం......

ఎంపీడీ కే.ఉషశ్రీ......



**నాతవరం పెన్ పవర్ (మార్చి 19):** ఈనెల 26వ తేదీన నాతవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి కే. ఉషశ్రీ తెలియజేశారు.

బుధవారం మీడియాకు ఇచ్చిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అధ్యక్షతన ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన నాతవరంలో గల మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులైన సర్పంచులు,ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులంతా పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఉషశ్రీ తెలియజేశారు.

# కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపును ఆపాలి

**స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు వ్యక్తులకి అప్పజెప్పేం దుకు కుట్ర**

**స్టీల్ ప్లాంట్ స్ట్రాటజిక్ సేల్ నిర్ణయం రద్దు చేయాలి.**

**ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలి. విశాఖ జిల్లా జేఏసీ**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 19** :విశాఖపట్నం స్టీల్ ప్లాంటు స్ట్రాటజిక్ సేల్ రద్దు నిర్ణయాన్ని కేంద్రం పార్లమెంటులో ప్రకటించాల ని,కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపును ఆపాలని, ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని కోరు తూ బుధవారం ఉదయం జగదాంబ వద్ద గల సి.ఐ.టి.యు ఆఫీసు నందు విశాఖ జిల్లా అఖిల పక్ష కార్మిక, ప్రజాసంఘాల జేఏసీ సమావేశం ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి జె ఎస్ అచ్యుతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నేతలు ప్రచార క్యాంపెయిన్ కరపత్రాన్ని విడుదల చేశారు. జేఏసీ చైర్మన్ ఎం జగ్గునాయుడు, వైస్ చైర్మన్ బి.నాగభూషణం, కన్వీనర్ ఎన్.కనకారావు లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు 11440 కోట్లు ప్యాకేజీ ఇచ్చి స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు వ్యక్తులకి అప్పజెప్పేందుకు కుట్ర పన్నుతున్నన్నారు. ఈ కుట్రను టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభు త్వం ఆపాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన ప్యా కేజీ డబ్బును ప్లాంటు ఉత్పత్తికి, యంత్రాల కు,ముడి సరుకులకు, కార్మికుల జీతభత్యాలకు చెల్లించకుండా 1140 కోట్లు బ్యాంకు అప్పులు చెల్లించారు. 500 కోట్ల రూపాయలు జీఎస్టీ పేరు తో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. 6700 కోట్లు ఇతర అప్పులు తీర్చారు. మిగిలింది 3 వేల కోట్లు. ఈ నిధులకు కూడా పర్మినెంట్ , కాం ట్రాక్ట్ కార్మికులను తొలగించాలని, పూర్తి ఉత్ప త్తి, రాబట్టాలని షరతులు పెట్టారు.విశాఖ స్టీల్ ప్లాంట్ లో 1100 మంది పర్మనెంట్ కార్మికులను విఆర్ఎస్ పేరుతో ఇంటికి పంపుతున్నారు. కాంట్రాక్ట్ కార్మికులను 5400 మందిని తొలగిం చేందుకు సిద్ధపడ్డారు. ఇప్పటికే 960 మందిని పాసులు రెన్యువల్ చేయకుండా విధులకు హాజరుకాకుండా నిలిపివేశారన్నారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరినీ యధావిధిగా విధుల్లో కి కొనసాగించాలని ఏ ఒక్కరిని విధుల నుంచి తొలగించరాదని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులున్నా యన్నారు.సొంత గనులు లేని ఏకైక స్టీల్ ప్లాంట్ విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రమే అన్నారు. విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయిం చకుండా అనకాపల్లి జిల్లాలో ఇంకా నిర్మాణం కాని ఆర్సెలర్ మిట్టల్ కంపెనీకి సొంత గనులు కేటాయించమని మోడీ ని మన రాష్ట్ర ముఖ్య మంత్రి అడగడం చూస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఆయనకు ఉన్న ప్రేమఏమిటో అర్థం అవుతుంద న్నారు.తక్షణమే రాష్ట్ర కూట మి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.స్టీల్ ప్లాంట్ పై మోడీ ప్రభుత్వ కుట్రలను ప్రజలందరి కీ తెలిసే విధంగా మార్చి 20 నుంచి అన్ని ప్రభు త్వ, ప్రైవేటు పరిశ్రమల వద్ద, బస్టాండ్ ల వద్ద బజారుల వద్ద ప్రజల నివ సించే ప్రాంతాలలో లక్షలాది కరపత్రాలు పంపిణీ చేస్తున్నామని ప్రక టించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా విశాఖ అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జేఏసీ ఏర్పడి 4 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఏప్రిల్ 1న జీవీఎంసీ వద్ద నిర్వహి స్తున్న శిబిరంలో వందలాది మంది తో మహాధ ర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం జరుగుతున్న పోరాటంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో త్యాగాలు చేసి పోరాటాలతో సాధించుకున్నటు వంటి స్టీల్ ప్లాంట్ ను పోరా టాలతోనేనిలబె ట్టుకుంటామన్నారు. 8500మంది నిర్వాసితు లందరికీ తక్షణమే ఉపాధి కల్పించాలని డిమాం డ్ చేశారు. స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పోరాటానికి జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావే శంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్, ప్రభుత్వ రంగ పరిశ్రమల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎస్ జ్యోతేశ్వర రావు, ఏఐటీయూసీ డిప్యూటీ జన రల్ సెక్రటరీ బూసి వెంకటరావు, సిఎఫ్టియుఐ నాయకులు సురేష్,రమణ, లక్ష్మి, హెచ్ఎంఎస్ నాయకులు ఉరుకూటి అప్పారావు,సుహాసిని, స్టీల్ ప్లాంట్ అఖిల పక్ష కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకు లు నమ్మి రమణ, వివి రమణ, వంశీకృష్ణ, జి.ర మణ, జీవీఎంసీ యూనియన్ అధ్యక్షులు నూక రాజు, శ్రామిక మహిళా నాయకులు పి.మణి, ఏ.సీతాలక్ష్మి, విఎమ్ఆర్డిఏ యూనియన్ నాయ కులు వి కృష్ణారావు, ముఠా కార్మిక సంఘం నాయకులు ఎం సుబ్బారావు, డివైఏ ఫ్ఐ జిల్లా కార్యదర్శి కే సంతోష్, హాస్పిటల్స్ వర్కర్స్ యూ నియన్ నాయకులు వై రాజు, విశాఖ పోర్ట్%ు% డాక్ యూనియన్ నాయకులు కే. సత్యనారా యణ, మత్స్యకార కార్మిక సంఘం నాయకులు కే. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జీకే వీధిలో పెస కమిటీ సభ్యుల ఆత్మీయ సమావేశం



జీకే వీధి పేసా ఉపాధ్యక్షులు గొర్లె వీర వెంకట్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఇటీవల ఎన్నిక కాబడ్డ పేసా కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులతో గూడెం కొత్త వీధిలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గూడెం కొత్త వీధి పేసా కమిటీ ఉపాధ్యక్షులు గొర్లె వీర వెంకట్ తెలిపారు. మండల కేంద్రంలో గల కళ్యాణమండపం నందు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పేసా కమిటీ యొక్క దిశా నిర్దేశాలను గురించి చర్చించుకోవడం కొరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే మండల బాడీ ఏర్పాటుకు కొరకు ఈ సమావేశంలో చర్చించుకోవడం జరుగుతుందని పేసా కమిటీ సభ్యులు కొర్ర బలరాం,కొర్ర భూపతి,రామచంద్రుడు, తెలిపారు.

# గృహాలకు పెరిగిన అదనపు సాయం కొరకు సర్వే తప్పనిసరి

- మార్చి 23 వరకు సర్వే చేయించుకోవాలి
- గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 19:**%ూ% పిఎంఏవై -జి 21-22 (1923) మరియు పీఎం జన్మన్(3198) లబ్ధిదారులకు అదనంగా ఎస్టీ-75000, పివిటిజి- 100000 రూపాయలు పెరిగిన డబ్బులు పొందుటకు అడిషనల్ ఫైనాన్స్ అసిస్టెన్స్ ( ఏఎఫ్ఏ )సర్వే చేయించుకోగలరని గూడెం కొత్త వీధి మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు లబ్ధిదారులకు తెలియజేశారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మరియు హౌసింగ్ సిబ్బంది సర్వే చేస్తున్నారు. లబ్ధిదారులు ఆధార్ నెంబర్ కి మొబైల్ నెంబర్ లింక్ అయి ఉన్న మొబైల్ నెంబర్,ఆధార్ తీసుకువెళ్లి సచివాలయ సిబ్బందిని గాని హౌసింగ్ సిబ్బందిని గాని కలిసి సర్వే చేయించుకోగలరని ఆయన తెలిపారు. ఒకవేళ ఆధార్ కి మొబైల్ నెంబర్ లింక్ అవ్వని ఎడల మొబైల్ నెంబర్ కి ఆధార్ లింక్ చేయించుకుని సర్వే చేయించుకోగలరు. ఈ అవకాశం మార్చి 23వ తారీకు వరకు ఉన్నది సద్వినియోగం చేసుకోగలరు అని ఆయన అన్నారు.

## అభివృద్ధికి బాటలు వేసిన వైఎస్ఆర్ పేరు తొలగిస్తారా?

- వైసీపీ అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం చిందులా?
- చంద్రబాబు, పవన్ లది పది నెలల అట్టర్ ఫ్లాప్ పాలన
- తమ కార్పొరేటర్లు డబ్బుల ఎర కి చిక్కరు
- స్క్రాప్ పోయినప్పటికీ ఉన్నవారంతా వైసిపి బ్లడ్.
- మీడియాతో " వాసుపల్లి" ఫైర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 19** :వైసిపి చేసిన మహోత్తరమైన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధినీ తనవిగా చూపిస్తూ కూటమి ప్రభు త్వం చిందులు వేయడం సిగ్గు చేటు అని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. అశీల మెట్ట కార్యాలయంలో బుధవారం ఉదయం దక్షణ వైసిపి వార్డు నాయకుల సమావేశం జ రిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం ఐదు నెలల పదవుల వ్యామోహంతో తమ కార్పొరేటర్లకు డబ్బుల ఎరవేసి లాక్కొనే ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. అధికార వ్యామోహాలతో వైసిపి వీడిన మిగిలిన వారంతా ఉన్నది వైసిపి వారసుల మాత్రమేనన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలో కూర్చున్న కూటమి ప్రభుత్వం 10 నెలల పాలన పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. కుటిల రాజకీయాల చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ ఒక రాజకీయ అసమర్థుడిగా మిగిలిపోయారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎంతో ప్రజలకు సేవలు అందించారన్నారు. ఆయన అధికారంలో ఉండి ఉంటే 75 వేల కోట్లు పేద ప్రజల ఖాతాల్లోకి చేరేవన్నారు. కానీ ప్రజల గుండెచప్పుడు జగనన్న కన్నా ఎక్కువ సంక్షేమనందిస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మొహం చాటేస్తున్నారని ప్రశ్నించారు. వారి చేతకాని తనం వల్ల ఆనాడు జగన్మోహన్ రెడ్డి నిర్మించిన 17 మెడికల్ కళాశాలలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. దక్షిణ నియో జకవర్గంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లో జరిగిన అభివృద్ధికి వైసిపి బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు. కానీ దానిని దెబ్బతీయాలన్న ఆలోచనతో జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా అంకెల గ్యారడి చూపించి అసెంబ్లీని ఏకపక్షంగా నడిపిస్తున్నారని దుయ్యబట్టారు. విశాఖలో కూటమి నాయకుల దాదాగిరితో వైయస్సార్ పేరును రాత్రికి రాత్రి తొలగించడం దుర్మార్గమ న్నారు. మధురవాడ నేడు అభివృద్ధిలో ఉం దంటే అక్కడ ఉన్న క్రికెట్ స్టేడియం కు అంతర్జా తీయ హోదా ఇచ్చిన ఘనత వైయస్సార్ అన్నారు. అలాగే ఆరిలోవ ప్రాంతం హెల్త్ సిటీగా మారిందంటే వైయస్సార్ హయాంలోనే జరిగింద న్నారు. వైసిపి నేతలపై అరాచకాలు, అక్రమ అరెస్టులు ఎన్ని చేయించిన జగనన్న అండగా ఉండగా తామె ఎవరో భయపడే ప్రసక్తి లేద న్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే అధికారం లోకి 175 సీట్లకు 175 సీట్లు వైసిపి కైవసం చేసుకుని మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవుతారని వాసుపల్లి గణేష్ కుమార్ ఘంటాప దంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్న జానకిరామ్, వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్,జిల్లా సెకరెటరీ పద్మనాభ అమ్మాజీ, 37 వ వార్డ్ కార్పొరేటర్ చెన్నై జానకిరామ్, జిల్లా %=×% అధ్యక్షులు వద్దది దిలీప్, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,30 వ వార్డ్ అధ్యక్షులు దశమంతుల మాణిక్యాల రావు 30 వ వార్డ్ ఇంచార్జి దశమంతుల చిన్ని, 31 వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ ఆర్.టి.ఐఅధ్యక్షులు దొడ్డి బాపు ఆనంద్, 32 వ వార్డ్ అధ్యక్షులు రాజారెడ్డి, 33వ వార్డ్ అధ్యక్షులు ముత్తబాటుల రమేష్, 34 వార్డ్ ఎర్రినమ్మ గుడి చైర్మన్ లండ రమణ, 35 వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనక రెడ్డి,39వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగాయమ్మ, సంస్కృత విభాగం అధ్యక్షులు సూర్య నాయుడు, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షకిల్, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు అరుగుల రాజు,సాగర్, బొడ్డు దానరాజ్, రఫి, వేణు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

తహసీల్దార్ టి.రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 19:**మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని గూడెం కొత్తవీధి మండల తహశీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాటు చేసిన ఏ,బి పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. పరీక్షల్లో విద్యార్థినీ,విద్యార్థుల హాజరు శాతాన్ని పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారి కుప్ప పోతురాజును అడిగి తెలుసుకున్నారు.హిందీ పరీక్షకు రెండు పరీక్ష కేంద్రాలలో ఒక విద్యార్థి హాజరు కాకపోగా 99 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాల ఆవరణ నుండి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు. వీఆర్వో లింగాలు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక పర్యటన



పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీలు

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 19:**మండలంలోని జోలాపుట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముంచంగిపుట్టు బాలురు 1, బాలికలు1లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించి, ఏ విధమైన అవకతవకాలు జరగకుండా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జోలపుట్టు 10వ తరగతి పరీక్ష కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు గైరాజరైనట్లు ఆయన వెల్లడించారు. పరీక్ష కేంద్రంలో చూసి కాపీ కు ఇన్విజి లేటర్లు ప్రోత్సహిస్తున్నారని పుకార్లు పట్ల ఆయన స్పందించారు. పరీక్ష కేంద్రంలో అన్ని గదుల్లో సీసీ కెమెరాలు అమర్చబడి, పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష కొనసాగుతుందన్నారు. అనంతరం ఫ్లైయింగ్ స్క్వాడ్ నాగభూషణ్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేపట్టారు. ఎటువంటి చూసి రాతలకు తావు లేకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జోలపుట్టు పరీక్ష కేంద్రంలో తెలుగు పేపరు మొదటి రోజే చూసి కాపీ జరిగిందని బయట పుకార్లు వినిపిస్తున్నప్పటికీ ఉన్నత స్థాయి అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వాహిస్తూ వెళ్లిపోవడం పట్ల ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదని బయట వ్యక్తులు విమర్శిస్తున్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో చూసి కాపీ కి ప్రోత్సహించకుండా ఇన్వీజిలెటర్లు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, పాఠశాల విద్య సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే విధంగా కృషి చేయాలని కోరుకుంటున్నారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ కోడ కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## డైలీ నగర్ దత్తత తీసుకున్న చింతపల్లి సిఆర్పిఎఫ్ బెటాలియన్

- అసిస్టెంట్ కమాండెంట్ వినీత.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 19:** కేంద్ర రిజర్వ్ పోలీస్ పోర్స్ (సిఆర్పిఎఫ్) ఆధ్వర్యంలో మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న చుంచుంపూడి గ్రామాన్ని సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి వినీత దత్తత తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఆమె గిరిజనులకు హామీ ఇచ్చారు. గ్రామంలో విద్యతోపాటు త్రాగునీటి సౌకర్యం, గ్రామానికి కావలసిన మౌలిక వసతలు కల్పనకు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేపడతామని, పేదరికంలో ఉన్న గిరిజనులను సంక్షేమం అందించడమే కాకుండా మంచి ఆలోచన విధానాలతో బహు ప్రపంచానికి పరిచయం చేస్తామని ఆమె అన్నారు. విద్యావంతులైన వారిని గుర్తించి ఉన్నత విద్యను అందించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలకు పంపించి విద్య బోధన అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. గిరిజనులు గంజాయి సాగు, రవాణాకు దూరంగా ఉండాలని, నాటు సారా తయారీ, విక్రయాలు, చేయకూడదని, ధూమపానానికి దూరంగా ఉండి ఆరోగ్యవంతులుగా ఉండాలని గిరిజనులకు ఆమె సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులను గుర్తించి నైపుణ్య అభివృద్ధి సంస్థ సహకారం తీసుకొని నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డైలీ నగర్ గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు





**గాజువాక: పెన్ పవర్, మార్చి 19** పేద వర్గాలు,,ఆదరణ కోల్పోయిన వారికి అండగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు గాజువాకలో ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటైందని,రంజాన్ పవిత్ర మాసంలో సామాజిక సేవ చేయాలనే దృక్పథంతో తొలి కార్యక్రమాన్ని గాజువాక నవాబ్ నగర్ లోని మదీనా మస్జీద్ లో గాజువాక పరిధిలోని అన్ని యూత్ కమిటీలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.సంఘం అధ్యక్షుడు మహ్మద్ సఫీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పేదల అభ్యున్నతి కోసం ఏర్పాటైన సంస్థకు కార్పొరేటర్ ఇమ్రాన్ పదివేల రూపాయల సాయం అందజేశారు.పేద ముస్లింలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి తోచిన సాయం అందించడమే లక్ష్యంగా సంస్థ పనిచేయాలని,సమాజ సేవలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందజేశారు.కార్యక్రమంలో అస్మత్ అలీ,తాజుద్దీన్,మహబూబ్ అలీ,మహ్మద్ ఇక్బల్,హరూన్ రషీద్,అమీన్ అషేన్,అబ్బాస్ అలీషా,బషీరుద్దీన్,అలీ రజా,మదీనా వలి,ఫజులూర్ రెహ్మాన్,గాజువాక పరిధిలోని యూత్ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 19 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# ఆర్గానిక్ కూరగాయలు ఉత్పత్తులను చేయండి.





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 19:** రైతులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి ఉపయోగించటం వలన ఆరోగ్యవంతమైన రైతులుగా ఉండేందుకు దోహదపడుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు వ్యవసాయ శాఖ అధికారి మధుసూదనరావు అన్నారు. బుధవారం ఎంపీపీ కోరాబు అనూష దేవి, సర్పంచ్ దురియా పుష్పలత లతో కలిసి మండల పరిషత్ కార్యాలయం అవరణంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఎంపీపీ కోరాబు అనూష దేవి , గ్రామ సర్పంచ్ దురియా పుష్పలత ఆర్గానిక్ కూరగాయలు రిబ్బన్ కట్ చేసి మొదటి కొనుగోలు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులు క్రయవిక్రయాలు చేసేందుకు ప్రత్యేక వెబ్సైటు ఉందన్నారు. రైతు సహకార సంఘాలు ద్వారా ఉత్పత్తులను సమిష్టిగా విక్రయించవచ్చునని తెలిపారు. రైతు సహకార సంఘాల సహకారంతో మార్కెటింగ్, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్ల తో ఒప్పందం చేసుకుని క్రయవిక్రయాలు సులభతరంగా ఉంటుందన్నారు. రైతుల పండించే ఉత్పత్తులకు ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నాయన్నారు. అనేకమంది రైతులు వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించేందుకు దోహదపడుతుందన్నారు. ఉత్పత్తులు నాణ్యతను బట్టి సరైన ధర నిర్ణయించడం జరుగుతుందన్నారు. మార్కెటింగ్ మీద ప్రత్యేక దృష్టి పెట్టి రైతులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సమర్ధవంతంగా విక్రయించుకునేలా ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎన్ ఎఫ్ జె వెంకటరమణ, చింతపల్లి, అన్నవరం యూనిట్ ఇన్చార్జిలు కొర్ర మోహన్, కిలో మోహన్, ఉల్లి సత్యనారాయణ, ముప్పల రంగారావు, గడుతూరి బొజ్జి పడాల్, రెడ్డి విజయ్ కుమార్, ఆనంద్ ఉత్తమ రైతుల పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 19 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

# మరణించిన కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన దొడ్డికిరణ్



**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 19 :** విశాఖ జిల్లా వై.ఎస్ ఆర్ సి. యువజన విభాగం అధ్యక్షులు దొడ్డి కిరణ్ పుట్టిన రోజు సందర్భంగా ఇటువలే గోపాలపట్నం మెయిన్ రోడ్, లక్కీ షాపింగ్ మాల్ ఎదురుగా బస్సును ఢీకొని మరణించిన ఆదర్శ్ నగర్, కొత్తపాలెం చెందిన వెంకట బాలాజీ పెద్ద కుటుంబానికి దొడ్డి కిరణ్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరు, తులసి, చిన్నబాబు,.రాంబాబు, దేవుడు బాబు అరుణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కిరణ్ ను సన్మానించిన కార్పొరేటర్ మొహ్మద్ ఇమ్రాన్



**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 19 :** విశాఖ జిల్లా వై.ఎస్ ఆర్ సి. యువజన విభాగం అధ్యక్షులు దొడ్డి కిరణ్ పుట్టిన రోజు సందర్భంగా 66 వార్డ్ వైఎస్సీపీ కార్పొరేటర్ మొహ్మద్ ఇమ్రాన్ శాలువ కప్పి, సన్మానం చేసి, కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ దాడి నూకరాజు, సౌత్ యూత్ వైఎస్సీపీ యూత్ ప్రెసిడెంట్ తీయడు రవి మరియు మళ్ళా యూత్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చింతపల్లి వాసుల త్రాగునీటి కష్టాలు తీరేదెప్పుడు



- త్రాగునీరు సమస్య పరిష్కరించాలంటూ ఖాళీ బిందెలతో ధర్నాకు దిగిన మహిళలు
- మద్దతుగా సిపిఎం పార్టీ నాయకులు



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 19: –** మేజర్ పంచాయతీలోని ఆయా వీధుల్లో ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్యపడాల్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాయి నగర్ వీధి నుండి హనుమాన్ కూడలి మీదుగా మండల పరిషత్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలతో ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావును, ఆర్డబ్ల్యూఎస్ జేఈ స్వర్ణలతను కొద్దిసేపు నిర్బంధించారు. రెండు సంవత్సరాలుగా మేజర్ పంచాయతీ చింతపల్లిలో ఆయా వీధుల్లో తాగునీరు సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు, అధికారులు విఫల మవుతున్నారని, కనీస అవసరాలకు నీరు అందక అనేక పాట్లు పడుతున్నామని స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సాయి నగర్ వీధిలో పలు లైన్లకు సక్రమంగా నీరు అందడం లేదని, వీధి కుళాయిలు పనిచేయడం లేదని, ట్యాంకుల ద్వారా అందించే నీరు సరఫరా సక్రమంగా అందడం లేదని వాపోయారు. గెలిపించిన నాయకులు, పంచాయితీ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోతే తామెలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మూడు రోజులకోసారి వచ్చే వాటర్ ట్యాంకర్ ఎప్పుడు వస్తుందో కూడా తెలియని పరిస్థితి ఉందని, ఉదయం 8 గంటలు దాటితే అందరూ కూలి పనులకు వెళ్లే వాళ్లమేనని, ఆ సమయం దాటిన తర్వాత వాటర్ ట్యాంక్ వస్తే ఎలా పట్టుకోవాలని నిలదీశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నయపడాల్ మాట్లాడుతూ సాయి నగర్ వీధిలోనే కాకుండా అనేక వీధుల్లో తాగునీటి సమస్య ఉందని, సమస్యను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. బుడతలవేనం నుంచి అంతర్ల, చుంచుంపూడి, డైలీ నగర్ వరకు గ్రావిటీ స్కీం కింద నీటిని అందిస్తున్న ఆ నీరు చాలక అంతర్లవాసులు వాడుకుంటున్నారని, చివరగా డైలీ నగర్ కు వారం రోజులకు ఒకసారి నీరు వస్తుందని వాపోయారు. అధికారులు తక్షణమే త్రాగునీరు అందించేందుకు మార్గాలు అన్వేషించాలని, లేకుంటే ఇక్కడ నుంచి కదిలేది లేదని హెచ్చరించారు. దీంతో అధికారులు మూడు రోజుల్లో ఒక సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మూడు రోజుల్లో ఒక సమస్య పరిష్కారం చేయకపోతే నాలుగవ రోజు ఇదే మండల ఆఫీస్ కు వచ్చి వంట వార్పు నిర్వహిస్తామని ఈ సందర్భంగా మహిళలతోపాటు సిపిఎం పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాగిన చిరంజీవి, స్థానిక నాయకులు కోటి, మరియు మహిళలు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ,ఆత్మరక్షణ కోసం శిక్షణా శిబిరం








**మహిళా భద్రతపై అవగాహనా సదస్సు**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 19. :**విశాఖపట్నం మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహనా కార్యక్రమాన్ని పైడా మహిళా కళాశాల మరియు ప్రిజం కళాశాలలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మొత్తం 300 మంది విద్యార్థినులకు స్వీయరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు, మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ యొక్క ప్రత్యేకతలు, ఉపయోగాలు వివరించాము. విద్యార్థినులకు యాప్ డౌన్‌లోడ్ చేసి, దాని వినియోగ విధానం గురించి పూర్తిగా అవగాహన కల్పించడం జరిగినది. అదనంగా, మహిళల రక్షణ కోసం ఒక ఆత్మరక్షణ శిక్షణా శిబిరం ను కూడా ఏర్పాటు చేయగా, ప్రొఫెషనల్ కరాటే కోచ్ ఆధ్వర్యంలో విద్యార్థినులు కీలకమైన రక్షణా పద్ధతులు, వ్యూహాలు నేర్చుకున్నారు. ఈ శిక్షణ ద్వారా వారు ఏవైనా అనుకోని ప్రమాదస్థితుల నుంచి బయటపడే మార్గాలను అభ్యసించడం జరిగినది.

# నేడు శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఉత్సవ జాతర సమావేశం

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 19:–**చింతపల్లి ఏజెన్సీ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరపు మహోత్సవములు ఏజెన్సీలో పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహోత్సవముల తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉత్సవాలలో చింతపల్లి ముత్యాలమ్మ అమ్మవారి తీర్ధ మహోత్సవములు ఒకటి, అటువంటి తీర్ధమహోత్సవములు జరిపించాలని స్థానిక సర్పంచ్ మరియు గత ఉత్సవ కమిటీ నిర్ణయించారు శుక్రవారం అనగా తేదీ 21. 3.2025 సాయంత్రం మూడున్నర గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించబడును కావున యావన్మంది భక్తులు, ప్రజానీకం, ఉద్యోగ సంఘం, వర్తక సంఘం, మోటారు యూనియన్, పాత్రికేయ సహోదరులు, నాయకులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొనవలసిందిగా కోరడమైనది.



# ఇంటి నిర్మాణం కోసం అదనంగా ఆర్థిక సాయం



**కొవ్వూరు, పెన్ పవర్, మార్చి 19:**ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్న అదనపు ఆర్థిక సహాయం మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో లబ్ధిదారులతో గృహ నిర్మాణ పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 21,584 మంది అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాల దశలో ఉన్న లబ్ధిదారులను కలిసి ప్రభుత్వ పథకంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు జిల్లావ్యాప్తంగా ఉన్న సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గృహ నిర్మాణ సంస్థ, గ్రామ మండల స్థాయి అధికారులతో కలిసి అవగాహన కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75000 ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా గృహ నిర్మాణ పనులను ఎటువంటి ఆటకం లేకుండా పూర్తి చేయాలని లక్ష్యంతో ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సొంత ఇంటి కల సహకారం చేసుకోవాలన్నారు. గృహ లబ్ధిదారుల ఇంటింటి సందర్శన కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 5804 మందికి సమాచారం ఇచ్చి 5758 లబ్ధిదారులను నేరుగా కలవడం జరిగింది అన్నారు. వారిలో 4409 మంది ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో గృహ నిర్మాణం చేపట్టేందుకు అంగీకారం తెలిపారన్నారు. మే 2025 చివరి నాటికి ఇంటి నిర్మాణం పూర్తి చెయ్యడం కోసం జిల్లాకు 6 వేల గృహాలను లక్ష్యంగా నిర్దేశించినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఎంపిడివోలు, గృహ నిర్మాణ సంస్థ అధికారులు క్షేత్ర స్థాయిలో అధికారులకు ఆయా సిబ్బంది వివరాలు తెలియచేయడం జరిగిందని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో హౌసింగ్ డిప్యూటి ఈఈ శేఖర్ బాబు, ఇతర క్షేత్రస్థాయి అధికారులతో కలిసి పర్యటించారు.

## ర్యాలి శివకేశవ హుండీ ఆదాయం లెక్కింపు

**జగన్మోహిని కేశవ స్వామి 9,21,301రూ, ఉమాక మండలేశ్వర స్వామి 1,27, 525రూ.**




**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 19:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి,గోపాల స్వామి, శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి హుండీ లెక్కింపు బుధవారం ప్రారంభమైంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆదేశంతో ధర్మాదాయ శాఖ రాజమహేంద్రవరం టీ.వీ.ఎస్ ఆర్ ప్రసాద్ పర్యవేక్షణలో హుండీ లెక్కి ప్రారంభించారు. నాలుగు నెలల 21 రోజుకు ఆలయ ప్రధాన హుండీ 7,11,464 రూపాయలు, అన్నదాన హుండీ 2,09,837 రూపాయలు మొత్తం 9,21,301 రూపాయలు . శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి రెండు నెలల 11 రోజులకు 1,27,525 రూపాయలు ఆదాయం ఇచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకట రమణమూర్తి తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది ,గ్రామస్తులు భక్తులు, సేవ సభ్యులు పాల్గొన్నారు.

## 72 కొత్త జంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్ళికానుక అందజేత



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 19:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం 72 నూతన జంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రూ.20వేలు పెళ్ళికానుకను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అందజేశారు. గత నెల రోజులుగా జరిగిన వివాహాల్లో దరఖాస్తు చేసుకున్న 72 నూతన వధూవరులందరికీ రూ.20 వేల చొప్పున రూ.14.40 లక్షలు అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి ఆడబిడ్డ నా కుటుంబ సభ్యురాలుగా భావించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20,000 పెళ్ళికానుక అందిస్తున్నామన్నారు. ఈ పెళ్లి కానుక అందుకోవడానికి ఒక్కటే అర్హతని మా నియోజకవర్గంలో ఆధార్ కార్డు కలిగి ఉండి అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని, పెళ్లికి పది రోజుల ముందు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నవీన్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం నిరుపేద ఆడబిడ్డ పెళ్లి చేసుకుంటే 20,000 రూపాయలు పెళ్ళికానుక జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తానని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 209 ఆడబిడ్డ పెళ్ళిళ్లకు రూ.41.80 లక్షలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షకు పదిమంది విద్యార్థులు గైర్హాజరు

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 19:** జగ్గంపేట మండలంలో రెండవ రోజు బుధవారం జరిగిన పదవ తరగతి హిందీ పరీక్షకు పదిమంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ ఆర్.స్వామి తెలిపారు. జగ్గంపేట ప్రభుత్వ హైస్కూల్, కాట్రావులపల్లి హైస్కూల్, శ్రీ చైతన్య, భాష్యం, వివేకానంద పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 1120 మంది విద్యార్థులకు గాను 1110 మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు.

## ఎస్సీ వర్గీకరణ నివేదికను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలి



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 19:** ఎస్సీ వర్గీకరణ నివేదికను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని జగ్గంపేట నియోజకవర్గ మాల ఉపకులాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జగ్గంపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. జగ్గంపేట బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఏకసభ్య కమిషన్ రాజీవ్ మిశ్రా 2011 జనాభా లెక్కల ప్రకారం నివేదిక తయారుచేసి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ కూటమి ముఖ్యమంత్రి కూడా క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు. అలాగే మాలలపై పక్షపాత ధోరణి చూపకూడదన్నారు. 2025 జనాభా లెక్కల ప్రకారం మాలలు ఎంతమంది ఉన్నారు, మాదిగ సోదరులు ఎంతమంది ఉన్నారో తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు మాట్లాడుతూ రాజీవ్ రంజాన్ మిశ్రా కమిటీని వెంటనే రద్దు పరచాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ రమేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల నాయకులు మర్రి పృథ్వీరాజ్, సలాది డేవిడ్, సోమవారం అప్పారావు, అశోక్, సేవ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నసంతర్పణకు హాజరైన జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 19:** జగ్గంపేట పట్టణంలో విష్ణాలయంలో ఉన్న ఆంజనేయస్వామిని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద జరిగిన అన్నసంతర్పణలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, పిటి ప్రసాద్, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, నరేష్ ఇతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని వెంటనే నిర్మించాలి

- ఆర్జేడీ కి ఏఐఎస్ఎఫ్ వినతి




**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 19:**ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకొని 20 సంవత్సరాలు దాటిందని, నూతన భవనం వెంటనే పునః నిర్మించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బుధవారం ఆర్జేడీ సుధారాణికి వినతి పత్రం అందజేశారు. తరువాత వారు మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్స్ రోజు రోజుకీ తగ్గుతూ వస్తున్నాయని, 12 గ్రామాల పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్నటువంటి ఈ ప్రభుత్వ కళాశాలను కాపాడుకోవాలన్నారు. ఎప్పుడు కూలిపోతాయో తెలియని బీటలు వారిన గోడల మధ్య విద్యార్థులకు రక్షణ లేదని, ఎటువంటి ప్రమాదాలు జరగకముందే, కళాశాల నూతన భవనం వెంటనే నిర్మించాలని,అలాగే ఖాళీగా ఉన్న పి.ఈ.టి పోస్ట్ భర్తీ చేసి ఆటస్థలం అభివృద్ధి చేయాలన్నారు. కళాశాల సరిహద్దులు సర్వే చేయించి కబ్జా దారులు నుండి కాపాడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. అలాగే పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉచిత విద్య కల్పించే ప్రభుత్వ విద్యాలయాలు అభివృద్ధి చేయకపోవడం వలన విద్యార్థులు అప్పులు చేసి ప్రైవేట్ కళాశాలల వైపు మొగ్గు చూపుతున్నారని, కొందరు విద్యార్థులు చదువుకు స్వస్తి చెప్పి కూలి పనులకి వెళ్తున్నారని, వెంటనే విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో కూడిన భవనం వెంటనే నిర్మించాలని కోరుతున్నామన్నారు. దాతలు ఇచ్చిన స్థలానికి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ వారి సైట్ ఆన్లైన్ లో చూపిస్తున్న స్థలానికి సంబంధం లేదని, దాతలు ఇచ్చిన స్థలం మొత్తం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాగే కాలేజి కమిటీ పేరుతో కాలేజి ఆస్తులతో ఆర్థిక కార్యకలాపాలు సాగిస్తున్న కమిటీని రద్దు చేయాలని అలాగే వారి ఆర్థిక కార్యకలాపాలపై విచారణ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, రవికుమార్ పాల్గొన్నారు.

## వెల్ నెస్ సెంటర్ కు టీవీ బహూకరణ



**ఆలమూరు,పెన్ పవర్,మార్చి 19:**మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రానికి బుధవారం గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు టీవీ బహూకరించారు. అలాగే వేసవిలో ఏఎన్ఎం,ఆశా వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకునే సమయంలో వడదెబ్బ తగలకుండా, ఎండ నుంచి కాపాడుకునేందుకు గాను ఆరోగ్య సిబ్బందికి గొడుగులు అందజేశారు. ఈ మేరకు సర్పంచ్ రాంబాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో రికార్డులు సక్రమంగా ఉండాలి

**రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్**



**ఆలమూరు,పెన్ పవర్, మార్చి 19:**ఆటోల నిర్వహణలో డ్రైవర్లు సక్రమంగా రికార్డులను నిర్వహించాలని రావులపాలెం రూరల్ సిహెచ్ విద్యాసాగర్ ఆటో డ్రైవర్లకు సూచించారు.ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్లో ఆటో డ్రైవర్లకు బుధవారం సిఐ విద్యాసాగర్ అవగాహన కల్పించారు. ఆటోలో రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ లు సక్రమంగా ఉండాలని సక్రమంగా నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ లు సక్రమంగా లేకపోతే తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఈ విషయాన్ని ఆటో డ్రైవర్ల అంతా ముందుగా గుర్తించి ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ లు ఏర్పాటు చేసుకోవాలని విద్యాసాగర్ కోరారు. డ్రైవర్లు ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన కోరారు.

## ఏలూరు మండల పరిషత్ కార్యాలయంలో వసూళ్ల రాణి

**ఏలూరు మార్చి 19 పెన్ పవర్:** ఏలూరు మండల పరిషత్ కార్యాలయంలో లంచాల వసూళ్లకు ఒక మహిళా సచివాలయం ఉద్యోగిని డిప్యూటేషన్ పై పెట్టుకుని మరి వసూళ్లకు పాల్పడుతున్నారని మండల పరిధిలోని గ్రామపంచాయతీల, సచివాలయాల సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఏ ఉద్యోగి కైనా సెలవు మంజూరు కావాలంటే రోజుకు రూ. 500–1000 ఇవ్వనిదే సెలవు మంజూరు కావడం లేదని సిబ్బంది మదన పడుతున్నారు. ఈ అంశం సచివాలయ ఉద్యోగులు ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. గత ఏడాది ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఓ సచివాలయంలోని మహిళా ఉద్యోగినిని మండల కార్యాలయానికి డిప్యూటేషన్ పై బదిలీ చేసి ఈ అక్రమ వసూళ్లకు తెర లేపారని ఆరోపణల వినిపిస్తున్నాయి. ఏడాదిగా ఆ మహిళా పోలీస్ ఉద్యోగిని మండల పరిషత్ కార్యాలయం లో పీట వేస్తారు. ఏడాది కాలంగా ఆ మహిళ ఉద్యోగి తను పనిచేసే సచివాలయంలో విధులు నిర్వహించకుండా మండల పరిషత్ కార్యాలయానికి అతుక్కుపోయారు. మండల పరిషత్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు నేరుగా ఆమెనే సంప్రదించాలి అని సూచించడంతో ఆమె వచ్చిన వారిని మీ పని జరగాలంటే ఉన్నతాధికారికి ఇంత సమర్పించుకోవాల్సిందేనని చెప్పడంతో వారు చేసేది లేక అడిగినంత సమర్పించుకుంటే తప్ప పని జరగని పరిస్థితి నెలకొన్నని వాపోతున్నారు. ఈ వస్తువుల రాణి దందా సచివాలయాల సిబ్బందితో ఆగడం లేదని మండలంలో జరిగే ఉపాధి హామీ పనులు నిర్వహించే వారిని కూడా వదలను వదలడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలోని నేతల సిఫార్సులతో మండల కార్యాలయంలో తిష్ట వేసి మండలంలో జరిగే సమాచారం గత ప్రభుత్వ నేతలకు చేరవేస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




## బెన్నబాబుకు రైసింగ్ స్టార్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డు




**అన్నవరం,పెన్ పవర్,మార్చి19 :** కాకినాడ జిల్లా అన్నవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పదిలం బెన్నబాబుకు రైజింగ్ స్టార్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డు దక్కింది. కొన్ని దశాబ్దాలుగా వైద్య రంగంలో అనేక సేవలు అందిస్తూ బేసిక్ మెడికల్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా మరియు రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య(ఫెడరేషన్) రాష్ట్ర పోలిట్ బ్యూరో,రాష్ట్ర సమాచార, ప్రచార శాఖ కార్యదర్శి గా ఉంటూ అన్నవరం పరిసర ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను మహారాష్ట్ర ముంబాయి కి చెందిన రైసింగ్ స్టార్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థ వారు రైసింగ్ స్టార్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డును వైద్యుడు బెన్నబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఆర్ఎంపి వైద్యుడు పదిలం బెన్నబాబు మాట్లాడుతూ రైసింగ్ స్టార్ అవార్డు రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

# అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం

**అల్లూరి సీతారామరాజు సేవాసమితి దాతృత్వం అభినందనీయం**

**పెనుమంట్ర(పోడూరు), పెన్ పవర్ మార్చి 19:** అనారోగ్య, ప్రమాద బాధితులకు పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు సేవాసమితి అందించే సాయం అభినందనీయమని పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు చేకూరి సూర్యనారాయణరాజు (సూరిబాబు) అన్నారు..బుధవారం వివిధ గ్రామాలకు చెందిన నలుగురు అనారోగ్య బాధితులకు రూ.20,000 ఆర్థిక సాయం అందజేశారు.పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ వారి ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి వారి దాతృత్వంతో పోడూరు మండలం కొమ్ము చిక్కాల గ్రామానికి చెందిన శ్రీమతి వై సుబ్బలక్ష్మి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వారికి రూ.5000, నరసాపురం మండలం దర్భరేవు గ్రామానికి చెందిన వి. సత్యనారాయణ రాజు గారు గుండె మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న కారణం చేత వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5000 నార్నిమెరక గ్రామానికి చెందిన బి. సూర్యనారాయణ రాజు మానసిక వ్యాధితో బాధపడుతున్న కారణంగా ఆయనకు చికిత్స నిమిత్తం రూ. 5000 , మట్లపాలెం గ్రామానికి చెందిన పి. రామకృష్ణ రాజుకి ఏ ఆధారం లేకుండా వృద్ధాప్యంతో బాధపడుతున్న కారణంగా ఆయనకు రూ.5000 ఆర్థికసాయం అందజేసినారు. ఆర్థిక సాయం అందుకున్న బాధితులు



వారి కుటుంబ సభ్యులు పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ కు, అల్లూరి సీతారామరాజు సేవాసమితికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు చేకూరి సూరిబాబు, కార్యదర్శి డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, గౌరవ అధ్యక్షులు కనుమూరి రామకృష్ణంరాజు, మాజీ కార్యదర్శి పీవీఎస్ సూర్యనారాయణ రాజు (డిటిడిసి బాబు,, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు, వేగేశ్న బదరీ నారాయణ రాజు, పేరిచర్ల సత్యనారాయణ (సత్తి బాబు )రాజు పాల్గొనినారు.

## పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన ప్రాజెక్ట్ అధికారి



**గంగవరం, పెన్ పవర్, మార్చి 18:**మండల కేంద్రమైన గంగవరం లో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాల ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను బుధవారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కే సింహాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు పొందుతున్న సదుపాయాల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని మాస్ కాపీయింగ్ కు ఎటువంటి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆశ్రమ బాలికున్నత పాఠశాలలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో లక్ష్మణరావు, ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అధికారిని సిడిపిఓ లక్ష్మి ఆధ్వర్యంలో పరీక్ష ప్రశాంతంగా జరిగింది.

## నేడు పోషన్ భీ పఢాయి బీ శిక్షణా కార్యక్రమం



**కాజులూరు,పెన్‌పవర్,మార్చి19:**మండల పరిధిలోని కాజులూరు ఎంపీపీ స్కూల్లో కాజులూరు కోలంక సెక్టార్ ,కాజులూరు సెక్టార్ ఆధ్వర్యంలో 40 మంది అంగన్వాడీ కార్యకర్తలకు బ్యాచ్‌లు వైజ్‌గా శిక్షణ ఇవ్వడం జరుగుతోందని ఐసీడిఎస్ ప్రాజెక్టు తాళ్లరేవు,సీడీపీవో వి.మాధవి, సూపర్వైజర్లు పి.కనకరత్నం, ఎస్బీ మాణిక్యాంబ హాజరై బాలికల సంరక్షణపై శిక్షణ ఇవ్వనున్నట్లు మాణిక్యాంబ బుధవారం మీడియాకు తెలిపారు.శిక్షణ మూడు రోజులపాటు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సు ఇవ్వడం జరుగుతోందన్నారు.40-45 మంది సమావేశానికి దగ్గరలోఉన్నవారు తప్పని సరిగా హాజరుకావాలని ఆమె సూచించారు. శిక్షణకు అంగన్వాడీ టీచర్లు తప్పని సరిగా 8-30కి హాజరై ఆన్‌లైన్లో గూగుల్ ఫాం నింపాలని సూచించారు. శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికీ డిజిటల్ సర్టిఫికెట్ వచ్చే విధంగా సీడీపీవో, సూపర్‌వైజర్ విధిగా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. ట్రైనింగ్‌లో భాగంగా మూడు రోజులకు కలిపి రూ.900 అందించడం జరుగుతుందన్నారు.

## ఫోక్సో చట్టం పై బాలికలకు అవగాహన కలిగించాలి.





**కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 18:** ఫోక్సో చట్టంపై యుక్త వయసులో ఉన్న బాలికలకు అవగాహన కలిగించవలసిన అవసరం ఎంతైనా ఉందని పడాల చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,కె.శ్రీనివాస్, డి ఆర్ డి ఎ, హ్యూమన్ డెవలప్మెంట్ రిసోర్స్ పర్సన్ యాంకర్ ,జి అనిల్ కుమార్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కిర్లంపూడి మండల మహిళా సమైక్య కార్యాలయంలో విఓ నాయకులకు, విఓఏలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం, శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న బాలికలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ, వ్యక్తిగత విద్య, ఇది నా తప్పు కాదు, వ్యక్తిగత భద్రతా నియమాలు, ఇంటర్నెట్ సేఫ్టీ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడమే కాకుండా, గ్రామస్థాయిలో తమ పరిధిలో ఉన్న బాలికలకు ఫోక్సో చట్టం పై అవగాహన కలిగించాలని వి ఓ, నాయకులను, విఓఏ లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు, బుల్లియ్య, సత్య ప్రసాద్, లోవరాజు, శాంత, సంధ్య, అధిక సంఖ్యలో విఓ నాయకులు, వి ఓ ఏ లు పాల్గొన్నారు

## తనయుడి జ్ఞాపకార్థం తండ్రి తాళ్లూరి గొల్లజీ దంపతులు పలు సేవా కార్యక్రమాలు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చ్ 19:**స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమాని తాళ్లూరి గొల్లాజి,రాధ దంపతుల ప్రధమ కుమారుడు తాళ్లూరి కామేశ్వరరావు కరోనా సమయంలో అస్వస్థకు గురై మృతి చెందడం జరిగింది.బుధవారం నాడు కామేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా స్థానిక దయానంద సరస్వతి అనాధ శరణాలయంలో విద్యార్థులకు గొల్లాజి దంపతులు భోజనాలు ఏర్పాటు చేసి,శరణాలయ ఆవరణలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ విజయబాబు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి సంఘ సభ్యులు కలిసి ఏలేశ్వరం పట్టణంలో పచ్చదనం పెంపొందించాలని సదుద్దేశంతో గొల్లాజి మొక్కలను నాటారు.అనంతరం ఏలేశ్వరం గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్లు త్రాగుటకు కూలింగ్ వాటర్ ప్లాంట్ ను హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ శైలజ సమక్షంలో గొల్లాజీ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఊర కృష్ణమూర్తి,వరుపుల చిట్టిబాబు, వాగు రాజేష్,గ్రంధి శ్రీను, కార్యదర్శిగోళ్ళ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెద్దగూడెంలో డ్రైనేజీలు శుభ్రపరిచిన అధికారులు



**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 19.** మండలం ముఖ్య కేంద్రమైన గోపాలపురం పెద్దగూడెంలో మురుగునీటి కాలువల పూడుక తీత వంటి పనులకు స్థానిక పంచాయతీ అధికారులు శ్రీకారం చుట్టారు. గ్రామ కార్యదర్శి వి అనురాధ పర్యవేక్షణలో సిబ్బంది దగ్గరుండి పరిశుభ్రత పనులను గురువారం చేయించారు. బీసీ కాలనీలో ఉన్న గ్రామ రహదారుల ఇరువైపులా బ్లీచింగ్ వెల్లారు. అలాగే పెద్దగూడెం లో ఉన్న ఊరేగినీటి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం యంత్రాల సహాయంతో తొలగించారు. మురికినీటి కాలువల పూడికతీత, రహదారులను శుభ్రపరచడం, రహదాలకు ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ చల్లించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి అనురాధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుకునీటి నిల్వలు ఉండడంవల్ల దోమల వృద్ధి చెంది అవి కుట్టి తద్వారా అనారోగ్యానికి గురవుతారు అన్నారు. అలాగే కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటిని మాత్రమే త్రాగాలని కోరారు. నిల్వ ఉండే మాంసపు ఆహారాన్ని తీసుకువద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని గ్రామపంచాయతీ వారికి సమస్య వంతు సహాయ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి జీవన్, వెల్ఫేర్ అసిస్టెంట్ పుష్పావణి, డిజిటల్ అసిస్టెంట్ డి సురేష్ కృష్ణ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మజ్జిగ వితరణ చేసిన కూటమి నేతలు



**గోపాలపురం/దేవరపల్లి, పెన్ పవర్, మార్చి 19.** నియోజకవర్గంలోని దేవరపల్లిలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు కూటమి నేతలు గురువారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. జనసేన పార్టీ నేత మాధవరపు వెంకటేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ మజ్జిగ ప్యాకెట్లను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ చైతన్య పాఠశాలలలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా కూటమినేతలు మాట్లాడుతూ ఎండలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయి అన్నారు. పరీక్షలు రాసే విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి, ఆరోగ్యాన్ని అందించడానికి మజ్జిగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా ఎండలు వారిని పడిన వారికి ఉపశమనాన్ని ఇస్తుందన్నారు. విద్యార్థులు సభ్యుని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి శివనాగ ప్రసాద్, దాసరి శేషారావు, జాజిమొగ్గల శ్రీనివాస్, సూరిశెట్టి బాలాజీ,సిద్ధార్థ తాతబ్బాయి, దుగ్గిన గంగాధర నాయుడు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న సన్నిధిలో మెరుగైన అభివృద్ధి

- క్యూలైన్లు పర్యవేక్షిస్తున్న ఆలయ ఉప కమిషనర్ ఎన్ ఎస్ చక్రధర్ రావు





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 19:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై యున్న క్షేత్రానికి భక్తులు వేలాది గా తరలివస్తున్నారు. ఏడు శనివారాల వెంకన్న దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలి రావడంతో భక్తులు సంఖ్య అధికమవడంతో వచ్చిన భక్తులకు ఇబ్బందులుయు ఎదుర్కోకుండా మెరుగైన క్యూలైన్లు ఏర్పాటు చేసింది. మాడ వీధుల్లో ఏడు ప్రదక్షిణాలు చేసే భక్తులకు ఎండ తగలకుండా మార్చి నెలల్లో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకుని చల్లవ పందుల్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లో ఉండే భక్తులు కిక్కిరిసిపోకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఉప కమిషనర్ ఎన్ ఎస్ .చక్రధర్ రావు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణను అడ్డుకోని మాల ప్రజా ప్రతినిధులు చచ్చినట్టే

**రాక్స్ జాతీయ అధ్యక్షుడు రత్నాకర్**



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 19 :**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు (రాక్స్) ఆర్ఎస్ రత్నాకర్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడకుండా మౌనంగా ఉండి పదవులను అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులు చనిపోయినట్టని కొవ్వొత్తి వెలిగించి సంతాపం వ్యక్తం చేశారు.బుధవారం కాకినాడ అంబేద్కర్ భవన్లో ఆర్ఎస్ రత్నాకర్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ చేస్తున్నామంటూ చంద్రబాబు తప్పు చేస్తున్నారని ఇది దేశవ్యాప్తంగా ఎస్సీలను అనగదొక్కేందుకు కుట్రని ఇది చంద్రబాబు తెలుసుకోవాలన్నారు. ఎటువంటి సంఖ్యా కొలమానం లేకుండా ఎస్సీ సామాజిక వర్గాలను విభజించడం తగదన్నారు. ఎస్సీ కులాల మధ్య వివాదాలు రేపేందుకు కేంద్ర స్థాయిలో జరుగుతున్న కుట్రని దీన్ని తెలుగు రాష్ట్రాల సీఎంలైన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రహించాలని సూచించారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఇద్దరు సీఎంలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర ఉత్తర, దక్షిణ భారతదేశంలో ఉన్న ఎస్సీలు దీనిపై పోరాడాలని ఈ ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని రత్నాకర్ కోరారు.ఈ సమావేశంలో మాలమహానాడు కార్యకర్తలు, రాక్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉచ్చులో బీజేపీ ఇరుక్కుంటుందా..?

**హైదరాబాద్, మార్చి 19, పెన్ పవర్:** బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది.దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ -9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి లీగల్‌గా ఎదుర్కునే రీతిలో పటిష్టంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది.

ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్ణయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.

# ఒక్కొక్కరిని దాటుకుంటూ వచ్చేశారే... రేవంత్ స్టైలే వేరు




**హైదరాబాద్, మార్చి 19, పెన్ పవర్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాల్లో తనకు తిరుగు లేకుండా చేసుకుంటున్నట్లే కనిపిస్తుంది. కనుచూపు మేరలో మరో నేత ఆయనకు పోటీకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఉన్న నలుగురైదుగురు సీనియర్ నేతలు సయితం రేవంత్ రెడ్డి ధాటికి తట్టుకోలేకపోతున్నట్లే కనిపిస్తుంది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య పోటీ తీవ్రంగానే ఉంది. సిద్ధరామయ్యను తప్పించి డీకేను ముఖ్యమంత్రిని చేస్తారన్న ప్రచారం అక్కడ జరుగుతుంది. కానీ తెలంగాణలో అలాంటి ప్రచారానికి కూడా తావులేకుండా గ్రౌండ్ వర్క్ ను ముందుగానే రేవంత్ చేసుకున్నట్లు కనిపిస్తుంది.రేవంత్ రెడ్డికి సరిసమానంగా పోటీ పడే నేత ఎవరూ కనిపించకుండా చేసుకున్నారు. సీనియర్ నేతలు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వారు ఉన్నా వారికి అధినాయకత్వం వద్ద ముఖ్యమంత్రి పదవిని చేపట్టేంత స్థాయిలేదన్న రీతిలో ఇప్పటికే కలరింగ్ వచ్చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండుసార్లు పీసీసీ చీఫ్ గా పనిచేసినా పార్టీని అధికారంలోకి తేలేకపోయారు. అది ఆయనకు మైనస్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి అధినాయకత్వం వద్ద మంచి మార్కులున్నప్పటికీ నాయకత్వంపై అనేక అనుమానాలున్నాయి. ఆయన సమర్థతపై సందేహాల వల్లనే ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి రేసులో లేరన్నది నిజమని చెప్పుకోవాలి. ఇటీవల తాను ముఖ్యమంత్రి పదవి రేసులో లేనని స్వయంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపర్చారు.. ఇక మల్లుభట్టి విక్రమార్క కు మంచి మార్కులు ఉన్నప్పటికీ అందరినీ, కలుపుకుని పోయే నేత అయినప్పటికీ, పార్టీని విజయం వైపు నడిపించే శక్తి సామర్థ్యాలు లేవన్నది పార్టీ వర్గాలే అంగీకరిస్తున్న విషయం. ఆయన వ్యక్తిత్వం మంచిదే. అవినీతి ముద్ర లేదు. వివాదరహితుడు. అయితే ప్రజలను ఆకట్టుకునేంత ప్రసంగాలు చేయలేకపోవడం ఆయన బలహీనత. ఆయనకున్నంతలో మధిర నియోజకవర్గం నేతగానే ఎక్కువగా చెలామణి అవుతారు. అంతే తప్ప రాష్ట్ర స్థాయి నేత కాలేరన్నది కాంగ్రెస్ పార్టీ నేతలే అంగీకరిస్తున్న విషయం. అందుకే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క పేరు కూడా రేవంత్ రెడ్డికి సరిసమాన స్థాయిలో లేకపోవడం రేవంత్ కు కలసి వచ్చినట్లుగానే కనిపిస్తుంది.ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తొలి నుంచి పార్టీని నమ్ముకున్న నేత. దశాబ్దాల నుంచి పార్టీలోనే కొనసాగుతుండటం ఆయనకున్న ప్రత్యేకత. ఎన్ని కష్టాలు ఎదురైనా
ఆయన పార్టీ జెండాను వదిలిపెట్టలేదు. అయితే కోమటిరెడ్డి దూకుడు మనస్తత్వంతో పాటు ఆయన పదిమందిని ఆకట్టుకునే పరిస్థితి లేదన్నది వాస్తవం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి సయితం స్వయంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు కొనసాగుతారని చెప్పి సెల్ఫ్ గోల్ వేసుకున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అందుకే ప్రచారం జరుగుతున్నట్లు రేవంత్ రెడ్డి పదవికి ముప్పు ఇప్పట్లో వచ్చే అవకాశం లేదు. క్రౌడ్ పుల్లర్ గా కూడా ఆయనకు పేరుండటం, ఆర్థికంగా, సామాజికంగా బలమైన నేత కావడం అదనపు బలం అని చెప్పక తప్పదు.

# భారీగా విస్తరిస్తున్న మహానగరం

**హైదరాబాద్, మార్చి 19, పెన్ పవర్:** హైదరాబాద్ మహానగర విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలతో పాటుగా.. కొత్తగా ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ)ని నిర్మిస్తున్నారు. దాదాపు 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. ఇందులో భాగంగా.. హెచ్ఎండీఏ తరహాలో ఫ్యూచర్సిటీ అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డు మధ్య మె?త్తం 56 గ్రామాలతో ఈ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నారు.అయితే ఈ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను పక్కా మాస్టర్ ప్లాన్ ప్రకారం అద్భుతంగా డెవలప్ చేయనున్నారు. ప్రస్తుతం ఈఅఆం పరిధిలోకి 56 గ్రామాలను తీసుకున్నారు. గతంలో ఇందులోని కొన్ని గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలో ఉండగా.. తాజాగా ఎఫ్‌సీడీఏ పరిధిలో కలిపారు. ఔటర్ రింగ్‌రోడ్ అవతల, శ్రీశైలం నేషనల్ హైవే, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు గ్రామాలను సైతం దీని పరిధిలోకి తీసుకొచ్చారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు సైతం ఎఫ్‌సీడీఏ పరిధిలో చేర్చారు.ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా.. మీర్‌ఖాన్ పేట గ్రామంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నారు. దీంతో పాటుగా.. అథారిటీ పరిధిలోని పలు హబ్లను కలిపి 12 జోన్లుగా విస్తరించే ఛాన్స్ ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్‌న్ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు, ఎకనామిక్ జోన్లు అభివృద్ధి చేయనున్నారు. అథారిటీ పరిధిలోనే కాంప్రహెన్సివల్ మాస్టర్ప్లాన్తో పాటు అన్ని ప్రాంతాలకు మల్టీ మోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ సైతం కల్పించనున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో కొత్తగా రేడియల్ రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా అవకాశం కల్పించనున్నారు. ఫ్యూచర్ సిటీ మెట్రోపై ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

1.ఫ్యూచర్ సిటీ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను ప్లాన్ ప్రకారం డెవలప్చేయనున్నారు. దీంతో ఏయే ప్రాంతాలు ఇందులో కలుస్తాయన్న అంశంపై అంతా ఆసక్తి నెలకొన్నది. 2.ఎఫ్సీడీఏ పరిధిలోకి ఇప్పటికే హెచ్ఎండీఏలోని 56 రెవెన్యూ గ్రామాలను కలపగా.. ఔటర్ రింగ్ రోడ్ అవతల, శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు ప్రాంతాలను కూడా తీసుకువచ్చారు.

3.రాజీవ్గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు కూడా ఫ్యూచర్ సిటీలో వచ్చి చేరాయి. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్‌న్ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో ఎకనామిక్ జోన్, ఇండస్ట్రియల్ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు.

4.ఈ అథారిటీ పరిధిలో కాంప్రహెన్సివల్ మాస్టర్ ప్లాన్ తో పాటు.. మల్టీమోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ కల్పించనున్నారు. భవిష్యత్లో ఈ ప్రాంతంలో రేడియల్‌రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా కల్పించనున్నారు.

5.ఫ్యూచర్ సిటీ అథారిటీ పరిధిలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్లతో కలిపి.. 12 జోన్లుగా విస్తరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

6.ఈ నగరాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిని ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దాలని యోచిస్తోంది. హైదరాబాద్ నగరం విస్తరణ కూడా ఎక్కువగా అటువైపే ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. 7.శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రోరైలు విస్తరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

8.ఈ నగరం అభివృద్ధి చెందడంతో హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. నగరంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి.

## నేడు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం




**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**
ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని మార్చి 20 న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఊరపిచ్చుకలు మరి ఇతర పక్షులను సంరక్షించాలన్న లక్ష్యంతో మార్చి 20 వ తేదీని పిచ్చుకల సంరక్షణ దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. మొట్టమొదటి ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని 2010లో పాటించారు. ప్రతి సంవత్సరం పిచ్చుకల దినోత్సవాన్ని మార్చి 20న జరుపుతారు. అంతర్జాతీయంగా పిచ్చుకల సంరక్షణ కోసం ఈ దినోత్సవాన్ని నేచర్ ఫరెవర్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఫ్రాన్స్ కు చెందిన ఎకో-సిస్ యాక్షన్ ఫౌండేషన్ మరియు ఇతర జాతీయ, అంతర్జాతీయ సంస్థల తోడ్పాటుతో నిర్వహిస్తుంది.
ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న సహజ జీవవైవిధ్యం మరియు జాతుల సంరక్షణ అవసరాన్ని గుర్తెరిగి, అందుకోసం క్రియాశీలకంగా పనిచేయడం కోసం ప్రజలను ఏకం చేయడం ఈ పిచ్చుకల దినోత్సవ ముఖ్యోద్దేశం.

# అలనాటి అందాల నటుడు, ఎవర్ గ్రీన్ సోగ్గాడు శోభన్ బాబు.

**-నేడు ఆయన వర్ధంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**
కనురెప్ప మరల్చలేని అందం శోభన్ బాబు సొంతం. ఎన్నో మరిచిపోలేని పాత్రలకు జీవం పోసి, తెలుగు వారి గుండెల్లో మహారాజుగా వెలుగొందింది ఆయన రూపం. ఇద్దరు భార్యల మధ్యలో నలిగిపోయే పాత్రలో నటించి మహిళా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన సోగ్గాడు ఆయన. ప్రేమకథలకు రొమాంటిక్ హీరోగా, మాస్, క్లాసికల్ పాత్రలకు నిర్వచనంగా నిలిచారు శోభన్ బాబు. ట్రాయాంగిల్ లవ్ స్టోరీలకు ట్రెండ్ సెట్టర్ గా నిలిచిన అరుదైన హీరో శోభన్ బాబు. నేడు ఆ అందాల సోగ్గాడి జయంతి. జనవరి14,1937లో కృష్ణా జిల్లా చిన నందిగామలో పుట్టిన శోభన్ బాబు అసలు పేరు ఉప్పు శోభనా చలపతి రావు. సామాన్య రైతుల కుటుంబంలో జన్మించిన ఈయన హైస్కూల్లో చదివిన రోజుల్లోనే నాటకాలపై ఆసక్తిని పెంచుకున్నారు. మద్రాసు లా కోర్సులో చేరినప్పటికీ నటన పైన ఆసక్తితో సినిమా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఉదయం కాలేజీకి వెళ్ళి, మధ్యాహ్నం నుండి స్టూడియోల వెంట తిరిగేవారు.. అప్పుడే తన పేరును శోభన్ బాబుగా మార్చుకున్నారు. 1959లో శోభన్ బాబు తన మొదటి సినిమా.. 'దైవబలం' చేశారు. ఎన్టీయార్ తో కలిసి చేసిన ఈ సినిమా విజయవంతం కాలేదు. దాని తర్వాత నెక్స్ట్ ఏడాదే భక్త శబరి చిత్రంలో మునికుమారుడుగా నటించారు. ఆ సినిమా సక్సెస్ కావడంతో .. సినీ పరిశ్రమకు, తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు శోభన్ బాబు. తర్వాత వచ్చిన చిన్న చిన్న అవకాశాలను సైతం సద్వినియోగం చేసుకుంటూ తెలుగు టాప్ హీరోల్లో ఒకరిగా నిలిచారు. నర్తనశాల, వీరాభిమన్యు, బంగారు పంజరం, మనుషులు మారాలి, దేవాలయం, సంపూర్ణ రామాయణం, బుద్ధిమంతుడు సినిమాలు శోభన్ బాబుకు మంచి పేరును తెచ్చిపెట్టాయి. దేవత, పండంటి కాపురం, కార్తీక దీపం సినిమాలతో శోభన్ బాబు మహిళా ప్రేక్షకులకు ఆరాధ్య కథానాయకుడుగా మారిపోయారు.హీరోగానే కెరీర్ ముగించిన శోభన్ బాబునటభూషణ, సోగ్గాడు, ఆంధ్రా అందగాడు బిరుదులను సొంతం చేసుకున్న శోభన్ బాబు సినీ ఫీల్డ్ లోనూ వెరీ హంబుల్ మ్యాన్ అనే పేరును తెచ్చుకున్నారు. ఎప్పుడూ ఎటువంటి కాంట్రవర్సీలకు పోకుండా?.అందరితోనూ కలిసిపోయే ఆయన సినిమాలకు దూరం అయిన తర్వాత మాత్రం ఎవరికీ కనిపించకుండా? కుటుంబానికే పరిమితమయ్యారు. హీరోగానే తన కెరీర్ ముగించారు. సహాయక పాత్రల జోలికి పోలేదు. సినీ జీవితానికి స్వస్తి చెప్పిన తర్వాత శోభన్ బాబు శేష జీవితాన్ని అందరికీ దూరంగా మద్రాసులో తన సొంత ఇంటిలోనే గడిపారు. మార్చి 20, 2008న కన్నుమూశారు. శోభన్ బాబు మనిషిగా మరణించినా.. నటుడిగా.. ఉత్తమ వ్యక్తిగా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ఇప్పటికీ ఎవర్ గ్రీన్ సోగ్గాడిగానే నిలిచి ఉన్నారు.

# ఐక్యరాజ్యసమితిలో హిందీకి మరింత ప్రాధాన్యం

**న్యూయార్క్: పెన్ పవర్:**ఐక్యరాజ్యసమితిలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించే ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత భారతీయ రాయబారి కార్యాలయ ప్రధాన అధికారి పర్వతనేని హరీష్‌తో న్యూయార్క్‌లోని ఆయన కార్యాలయంలో సమావేశయ్యారు. హిందీ వినియోగానికి సంబంధించిన అనేక అంశాలను వీరిరువురు చర్చించారు. ఐక్యరాజ్యసమితి నుంచి హిందీలో వార్తలను ప్రసారం చేయడంతో పాటు హిందీ భాషను మరింత మందికి చేరువ చేసే ప్రాజెక్టును మరో 5 సంవత్సరాల పాటు పొడిగించేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన వెల్లడించారు.
ఈ కార్యక్రమానికి భారత్ ప్రతి ఏడాది ?13 కోట్లు అందజేస్తుందని, ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా కొనసాగుతోన్న ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో ఒక ప్రత్యేక యాప్ ద్వారా మరింత బలోపేతం చేయాలని యోచన జరుగుతోందని తెలిపారు. ఆచార్య యార్లగడ్డ మాట్లాడుతూ, విదేశాంగమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన తొలి నేత అని, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు కూడా హిందీలో ప్రసంగించారని గుర్తుచేశారు. అలాగే, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల సమయంలో వివిధ దేశాధినేతలతో హిందీలోనే చర్చలు జరుపుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలో అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్ భాషలు అధికార భాషలుగా ఉన్నాయని, హిందీని కూడా అధికార భాషగా గుర్తింపు పొందేలా చేయడం అటల్ బిహారీ వాజ్‌పేయి గారి కలగా ఉందని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**ఏలూరు: పెన్ పవర్:** ఏలూరు జాతీయ రహదారిలోని ఏలూరు ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో మంగళవారం అర్ధరాత్రి కారును లారీ ఢీకొంది ఈ ఘటనలో కారుల ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులలో ఇద్దరు గాయాల పాలయ్యారు. లారీ తో సహా డ్రైవర్ పారారయ్యాడు. గుంటూరులో ఉన్న ఓ ఆసుపత్రిలో డిస్చార్జ్ అయిన వ్యక్తిని తాడేపల్లిగూడెం తరలిస్తుండగా మార్గమధ్యలో ఏలూరు జాతీయ రహదారిలో ఈ ఘటన చోటుచసుకుంది. పోలీసులు ఈ ఘటనపై విచారిస్తున్నారు

## గూడురు రైల్వేస్టేషన్ కు మహర్దశ

**నెల్లూరు, మార్చి 19, పెన్ పవర్:** )దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కీలకమైన జంక్షన్లలో ఒకటైన గూడూరు రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరు రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయడానికి రైల్వే మంత్రిత్వ శాఖ రూ.49కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులతో స్టేషన్ రూపురేఖల్ని సమూలంగా మారుస్తారు. ప్రయాణీకులకు మెరుగై?న ప్రయాణ అనుభవాన్ని కల్పించడంతో పాటె? తిరుపతి, నెల్లూరు జిల్లా ప్రాంత ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగు పరచడానికి ఉపయోగ పడుతుంది.దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న గూడూరు రైల్వే స్టేషన్ చెన్నైకు సమీపంలో ఉన్న కీలకమైన రైలు జంక్షన్, దక్షిణ కోస్తాలో గూడూరు కీలకమైన రవాణ కూడలిగా ఉంది. ఈ ప్రాంతంలోని కీలక స్టేషన్లను ఆధునీకరించే చర్యల్లో భాగంగా తాజాగా నిధులు కేటాయించారు.రైలు ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడం కోసం ఈ నిధులు మంజూరు చేశారు. గూడూరు ప్రాంతం సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా స్టేషన్ అభివృద్ధి పనులు చేపడతారు.

**ప్రాజెక్టులో భాగంగా?**

1. గ్రౌండ్ + 2 అంతస్తులతో కూడిన కొత్త స్టేషన్ భవనం నిర్మిస్తారు.
2. 1 నుండి 5 వరకు ప్లాట్‌ఫారమ్‌లపై పూర్తిగా కవర్ ఓవర్ ప్లాట్‌ఫారమ్‌లను నిర్మిస్తారు.
3. తూర్పు నుండి పడమర ప్రవేశ ద్వారం వరకు 12 మీటర్ల వెడల్పు గల రూఫ్ ప్లాజాను స్టేషన్ భవనంతో అనుసంధానిస్తారు.
4. సర్క్యులేటింగ్ ఏరియాకు అభివృద్ధి చేస్తారు.
5. స్టేషన్ భవనాలకు కొత్త రూపురేఖలు కల్పిస్తారు.

విజయవాడ రైల్వే డివిజన్‌లో 21 రైల్వే స్టేషన్‌లను రూ.567.41 కోట్లతో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టినట్టు విజయవాడ డిఆర్ఎం నరేంద్ర పాటిల్ తెలిపారు.

## విచ్చలవిడిగా వర్శిటీలకు అనుమతులు

**విజయవాడ, మార్చి 19, పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు మంత్రి నారా లోకేష్. ముఖ్యంగా విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. అదే సమయంలో అమరావతిలో డీప్ టెక్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. గత కొద్దిరోజులుగా యూనివర్సిటీల ఏర్పాటు విషయంలో జాప్యం జరుగుతూ వచ్చింది. అందుకే త్వరగా ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.అమరావతి రాజధానినిర్మాణ పనులు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ప్రధాని మోదీ పనులు పునః ప్రారంభించనున్నారు. అదే సమయంలో ఇతర సంస్థల నిర్మాణం పై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే అమరావతిలో డీప్ టెక్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఐఐటి మద్రాస్, టోక్యో యూనివర్సిటీ, ఎల్ అండ్ టి సంస్థల సహకారంతో అమరావతి ప్రాంతంలో యూనివర్సిటీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది.ఏపీ ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఆ రంగానికి సంబంధించి విశాఖలో ఏఐ యూనివర్సిటీ నెలకొల్పే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా నారా లోకేష్ ఈ విషయంలో పూర్తిస్థాయిలో క్లారిటీ ఇచ్చారు. ఏపీ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లును నారా లోకేష్ మంగళవారం ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మొత్తానికి అయితే ఏపీలో యూనివర్సిటీల ఏర్పాటు విషయంలో ఫుల్ క్లారిటీ వచ్చింది.

## నాగ్ పూర్ హింస వెనుక కుట్ర

**ముంబై, మార్చి 19, పెన్ పవర్:** మహారాష్ట్రలో ఔరంగాజేబు సమాధి వివాదం చినికి చినికి గాలివానగా మారింది. నాగ్‌పూర్‌లో ఇది అల్లర్లకు దారితీసింది. సోమవారం రాత్రి చెలరేగిన అల్లర్లలో 33 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కీలక ప్రకటన చేశారు. అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్నారు. అల్లర్లలో ప్రమేయమున్న 50 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అత్యంత ప్రశాంతమైన నగరంగా పేరుంది. 1993 నుండి ఇక్కడ మతపరమైన అల్లర్లు జరగలేదు. నేడు అది హింసాకాండలో మండుతోంది. నాగ్‌పూర్ పోలీసులు ఈ సంఘటనను బాగా ప్లాన్ చేసిన కుట్రగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నప్పటికీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా ఈ వాస్తవాన్ని అంగీకరించి, దానికి సంబంధించిన ఆధారాలను కూడా అందించారు. ఈ సంఘటనకు అల్లర్లు ఇప్పటికే సన్నాహాలు చేశాయని ఆయన అన్నారు.ఛావా సినిమా తరువాత ఔరంగాజేబు అకృత్యాలు ప్రజలకు తెలిశాయని, శంభాజీ వీరత్వంపై జనం ప్రశంసలు కురిపిస్తున్నారని ఫడ్నవీస్ అన్నారు. ఇది తట్టుకోలేక కొన్ని అరాచక శక్తులు హింసను రెచ్చగొట్టాయన్నారు. 11 పోలీసు స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూ కొనసాగుతున్నట్టు వెల్లడించారు. అల్లర్లలో ముగ్గురు డీసీపీలకు కూడా గాయాలైనట్టు తెలిపారు. అల్లర్లలో గాయపడ్డ డీసీసీతో ఫోన్లో వీడియోకాల్ మాట్లాడారు ఫడ్నవీస్. కాగా, ప్రజలు సంయమనం పాటించాలని సీఎం ఫడ్నవీస్ పిలుపునిచ్చారు. శాంతిని నెలకొల్పాలన్న ఆయన, మహారాష్ట్ర అభివృద్ధికి మారుపేరు అని, ఎన్నో పెట్టుబడులు ఇక్కడికి వస్తున్నాయి. సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సీఎం అన్నారు.అయితే నాగ్‌పూర్ హింసపై విపక్షాలు మహాయుతి సర్కార్‌ను నిలదీశాయి. సీఎం ఫడ్నవీస్ మహారాష్ట్రను మణిపూర్‌లా మార్చేశారని శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఆదిత్యా ఠాక్రే ఆరోపించారు. హోంశాఖ కూడా ఫడ్నవీస్ దగ్గరే ఉందని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఫడ్నవీస్ రాజీనామా చేయాలని ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. సీఎం సొంత నియోజకవర్గంలో హింస రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతోందన్నారు సంజయ్ రౌత్. ఔరంగజేబు సమాధి చుట్టూ మహారాష్ట్రలో రాజకీయ, మతపరమైన వివాదాలు ఉద్రిక్తతలకు దారితీశాయి. నాగ్‌పూర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా హైటెన్షన్ వాతావరణం ఉంది.ఇదిలావుంటే, నాగ్‌పూర్ హింసను ప్రత్యక్షంగా చూసిన వారు మాట్లాడుతూ, అల్లర్లు పూర్తిగా సిద్ధమై వీధుల్లోకి ప్రవేశించి ఇళ్ళు, భవనాలు, దుకాణాలు, వాహనాలను రాళ్లతో రువ్వడం ద్వారా ధ్వంసం చేశాయని చెప్పారు. అది చాలా భయంకరమైన దృశ్యమని, ప్రజలు ఇప్పటికీ భయం నీడలోనే జీవిస్తున్నారని చెప్పారు. ఈ సంఘటన గురించి పెద్ద ప్రశ్న ఏమిటంటే 1993 తర్వాత ఇక్కడ అల్లర్లు జరగలేదు, మరి ఇంత పెద్ద గొడవ అకస్మాత్తుగా ఎలా జరిగింది? పరిస్థితి ఎలాతయారైందంటే, ఇప్పటికీ 11 చోట్ల కర్ఫ్యూ ఉంది. మహల్, హంసపురి ప్రాంతాలు ఉద్రిక్తంగా మారిపోయాయి.పోలీసుల సమాచారం ప్రకారం సోషల్ మీడియాలో ఒక పుకారు వ్యాపించింది. దీని తరువాత, వందలాది మంది అల్లరిమూకలు కొద్దిసేపటిలోనే అక్కడికి చేరుకున్నారు. ఈ అల్లరిమూకలు రాళ్ళు, కర్రలు, రాడ్లు, కత్తులు, ఈటెలు, హాకీ కర్రలతో వచ్చారు. ఈ అల్లర్లలో కొందరు కాలినడకన వచ్చారు. మరికొందరు నంబర్ ప్లేట్లు లేని బైక్‌లు, స్కూటర్లపై వచ్చారు. పరిస్థితిని చూస్తుంటే ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు కర్ఫ్యూ విధించారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా దానిని సడలించలేకపోయారు. పుకార్లు వ్యాప్తి చేసేవారిని, అల్లర్లమూకలను గుర్తించడానికి పోలీసులు ఎలక్ట్రానిక్ నిఘాను ఉపయోగిస్తున్నారు.

# వైసీపీ నేతల మెడకు లిక్కర్ స్కాం

**కడప, మార్చి 19, పెన్ పవర్: :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. రాజకీయ ఎత్తుగడలతో పాటు ప్రత్యర్థులపై పై చేయి సాధించే క్రమంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరల్ని అమాంతం పెంచేసింది.సంపూర్ణ మద్య నిషేధంలో భాగమంటూ మద్యం విక్రయాలపై రకరకాల ప్రయోగాలు చేశారు. 2019 చివరిలో కొత్త లిక్కర్ పాలసీని వైసీపీ ప్రవేశపెట్టింది. మద్యం దుకాణాల స్థానంలో ప్రభుత్వమే మద్యం విక్రయించేలా వైన్ షాపుల్ని ఏర్పాటు చేశారు.ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా ఖజానాకు వచ్చే ఆదాయం భారీగా పెరిగింది. అదే సమయంలో మద్యం బ్రాండ్లపై తీవ్ర విమర?శలు వచ్చాయి. పొరుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఏపీలో మద్యం ధరల్ని పెంచేశారు. 2019 మే నెలకు ముందు ఉన్న ధరలతో పోలిస్తే రెండు, మూడు రెట్లు అధికంగా వసూలు చేశారు. ఆ తర్వాత పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం రవాణా అధికం కావడం, నాటుసారా వినియోగం పెరగడంతో విధిలేని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాలతో సమానం చేశారు.ధరల్ని కొంత మేర తగ్గించిన మద్యం బ్రాండ్ల మతలబు మాత్రం ఐదేళ్ల పాటు సాగింది. జనం కోరుకునే బ్రాండ్లను కాకుండా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మే బ్రాండ్లను మాత్రమే కొనాల్సిన పరిస్థితి కల్పించారు. బ్రాండ్లతో సంబంధం లేకుండా రూ.150 నుంచి ధరల్ని ఖరారు చేసి మద్యాన్ని విక్రయించారు. దీంతో నాణ్యత లేని మద్యాన్ని కూడా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందనే అక్రోశం ప్రజల్లో పెరిగింది. ఊరు పేరు లేని బ్రాండ్లను ఊరురా విక్రయించడంలో ప్రభుత్వ పెద్దలు వ్యూహాత్మకంగా వ్యవహరించినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది.ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు ప్రభుత్వ సలహాదారు రాజ్ కసిరెడ్డి కనుసన్నల్లో ఈ కొనుగోళ్ల తతంగం నడిచింది. మద్యం విక్రయాలను కేవలం నగదును మాత్రమే అనుమతించడం ద్వారా ఎప్పటికప్పుడు ముడుపులు నేరుగా ప్రభుత్వ పెద్దలకు చేరి ఉంటాయని కూటమి ప్రభుత్వం అనుమానిస్తోంది. ఏపీబేవరేజీస్ కార్పొరేషన్ ఉద్యోగులను విచారించడంతో లిక్కర్ ఇండెంట్ల గుట్టు మాత్రం వీడింది. ఏ రోజు ఏ దుకాణానికి ఏ బ్రాండ్లు వెళ్లాలో కూడా ప్రభుత్వంలో కీలక వ్యక్తులే నిర్ణయించే వారు.మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో రూ.3వేల కోట్ల రుపాయల అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ ముడుపులన్నీ చివరిగా ఓ చోటకు చేరినట్టు సాక్ష్యాధారాలు లభించాయని ప్రభుత్వ




వర్గాలు చెబుతున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సన్నిహితుడు, ఎంపీ మిథున్ రెడ్డి వరకు చేరాయి. వైసీపీలో కీలకంగా ఉన్న నాయకుల్లో మిథున్ రెడ్డి కూడా ఒకరు. మరోవైపు మద్యం కొనుగోళ్లు, అక్రమాల వ్యవహారంలో వైసీపీ అగ్రనేతలపై కూడా చర్యలు ఉంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. మద్యం ప్రయోజనాలన్ని అంతిమంగా ఒకే చోటుకు చేరాయని దర్యాప్తు వర్గాలు చెబుతున్నాయి.ఇటీవల కాకినాడ సీ పోర్టు వ్యవహ?రంలో సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా లిక్కర్ సిండికేట్ల అంశాన్ని ప్రస్తావించారు. ఈ కేసుల్లో సాయిరెడ్డి అప్రూవర్‌గా మారుతారనే ప్రచారం కూడా జరుగుతోంది. సాయిరెడ్డి గుట్టు విప్పితే వైసీపీ పెద్దలు చిక్కుల్లో పెడతారని ప్రచారం ఉంది.

ఆంధ్రప్రదేశ్ మద్యం కొనుగోళ్లలో అక్రమాలపై సిట్ దర్యాప్తు నేపథ్యంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టను ఆశ్రయించారు. గత ఏడాది సెప్టెంబరు 23న సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిలు ఇవ్వాలని వైకాపా ఎంపీ మిథున్ రెడ్డి.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.కేసులో మధ్యంతర ముందస్తు బెయిలు ఇవ్వాలని కోరుతూ అనుబంధ పిటిషన్ సమర్పించారు. మద్యం కుంభకోణం కేసులో తనను చేర్చినట్లు ఇటీవల మీడియా కథనాలు వచ్చా యని ప్రస్తావించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యే కాధికారిగా పనిచేసిన సత్యప్రసాద్ మెజిస్ట్రేట్ ముందు ఇచ్చిన వాంగ్మూలాన్ని సైతం మీడియా ప్రచురించిందని మిథున్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వంలో మద్యం కంపెనీలకు నష్టం, కొన్నింటికి అనుచిత లబ్ధి కలిగేలా లావాదేవీలను తానే పర్య వేక్షించినట్లు అందులో ఆరోపించారని, ఇవి నిరాధారమై నవని తెలిపారు. సంబంధిత కోర్టులో మెమో దాఖలు చేసి నిందితులను అరెస్టు చేసేందుకు సీఐడీ చర్యలు తీసుకుంటోందని, ఈ మెమో కోసం తాను విఫల యత్నం చేశాన, తనను ఎప్పుడైనా అరెస్టు చేసే అవకాశముందన్నారు.ప్రత్యేకాధికారి, వాంగ్మూలంలోని అంశాలు వాస్తవమనుకున్నా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న సెక్షన్లు తనకు వర్తించబోవని తెలి పారు. ఏప్రిల్ వరకు బడ్జెట్ సమావేశాలు ఉన్నం దున సభకు తాను హాజరుకావాల్సి ఉందని తెలి పారు. తన కస్టోడియల్ విచారణ అవసరం లేదని దర్యాప్తునకు సహకరిస్తానని, మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# మలుపులు తిరుగుతున్న రన్యా రావు కేసు

**బెంగళూరు, మార్చి 19, పెన్ పవర్:**

బెంగళూరు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నటి రన్యా రావుకు కష్టాలు రెట్టింపయ్యాయి.రన్యారావు.. అమ్మాయి బాగుందని..ముచ్చటపడేరు. ఖతర్నాక్ లేడీ. అమ్మాయి హీరోయిన్ కదాఅని జాలిపడేరు.. .పక్కా ఫోర్ట్వంటీ. ఇప్పుడీ బంగారు తల్లి పేరు దేశం మొత్తం మార్మోగుతోంది. గోల్డ్ స్మగ్లింగ్ స్కూల్‌లో కొత్త పాఠాలు నేర్చుకుని.. కిలోల లెక్కన బంగారాన్ని చాలా పకడ్బందీగా.. పద్దతిగా తరలిస్తూ కోట్లు వెనకేసుకుని కూర్చుంది. దొంగ బంగారాన్ని దొర వేషంలో దొంగచాటుగా చేరవేయడంలో ఎన్ని డిగ్రీ పట్టాలు తీసుకుందో కానీ.. కాళ్ల పట్టీల దగ్గర నుంచి నుదుటి పాపటి దాకా పసిడిని ఒడిసి పట్టిదంంటే తస్సాదియ్యా మానవుడి కంటికి కనిపించదు. ఎఐ టెక్నాలజీ కెమెరాకు చిక్కదు. రన్యా రావు బెయిల్ పిటిషన్‌పై విచారణను బెంగళూరు కోర్టు వాయిదా వేసింది. రన్యా రావుతో పెళ్లి విషయంపై ఆమె భర్త జతిన్ హుక్కేరి కోర్టుకు సంచలన విషయాలు వెల్లడించారు. రన్యతో తనకు గత నవంబరులో పెళ్లి జరిగిందని , కాని డిసెంబర్ నుంచే తాము విడిగా ఉంటున్నామని కోర్టుకు తెలిపారు. కాకపోతే తాము అధికారికంగా విడిపోలేదని, కొన్ని కారణాల వల్ల వేరుగా ఉంటున్నామని చెప్పారు.బంగారం స్మగ్లింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగు లోకి వచ్చాయి. బెంగళూరు మాత్రమే కాకుండా గోవా , ముంబై నుంచి కూడా రన్యా రావు దుబాయ్‌కు వెళ్లినట్టు ఆఖీఎ అధికారులు వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులతో బంగారం స్మగ్లింగ్ జరుగుతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. 45 సార్లు దుబాయ్‌కు ఉదయం వెళ్లిన రన్యా సాయంత్రానికి తిరిగి వచ్చినట్టు తెలిపారు.గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రన్యా రావు భర్త జతిన్‌పై ఈనెల 24వ తేదీ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కర్నాటక హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే జతిన్‌కు వ్యతిరేంగా పిటిషన్ వేస్తామని ఆఖీఎ అధికారులు వెల్లడించారు. గత నవంబర్‌లో బెంగళూరులోని హోటల్ తాజ్ వెస్ట్ ఎండ్‌లో రన్య-జతిన్ వివాహం జరిగింది. . ఈ సింగారమ్మ గోల్డ్ దెబ్బకు ఇప్పుడు కర్నాటక రాజకీయ కూసాలు కదిలిపోతున్నాయి. అసలే కన్నడ పాలిటిక్స్ ఎంత ఇంపుగా ఉంటాయో అందరికి తెలుసు. ఎక్కడ ఏ దగుల్బాజీ దందా జరిగినా.. దానికి అక్కడి పాలిటిక్స్‌కు లింకయి సింకై.. రచ్చ రచ్చ చేస్తుంటాయి. ఇప్పుడదే జరుగుతోందక్కడ. పోనీ అక్కడ దాకా ఆగిందా అంటే.. ఐపీఎస్ ఆఫీసర్ల దాకా పాకింది. ప్రొటోకాల్ రగడ అంటుకుంది. పోనీ అంతటితో ఆగిందా అనుకుంటే..చివరకు మన టాలీవుడ్ కొంపకూ నిప్పు అంటుకుంది. తరుణ్ రాజ్ కొండూరు అట. పాపం ఈ పిలకాయ పరిచయం అనే సినిమాతో టాలీవుడ్ జనాలకు పరిచయం అయ్యాడు. తర్వాత పత్తాలేకుండా పోయాడు. చివరికి రన్యారావు పణ్యమా అని ఈ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో తేలాడు.పసిడి దందాలో ఈ పిలకాయకీ ఘనమైన వాటానే ఇచ్చింది రన్యా మేడమ్. తురుణ్‌కు విరాట్ అని ఇంకో పేరు కూడా ఉంది. రన్యారావుతో 2019నుంచి తరుణ్‌రాజ్‌కు పరిచయం ఉన్నట్లు డీఆర్ఐ విచారణలో తేలింది. అప్పట్నుంచి క్రమ క్రమంగా రన్యారావుతో క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగిస్తూ, అవి కాస్తా అక్రమాలకు దారి తీసేంతగా వారి మధ్య బంధం బలపడిందట. అదెలాగో చెప్పే ముందు మనం రన్యారావు తన స్టేట్‌మెంట్‌లో ఎన్ని సుద్ధపూస కబుర్లు చెప్పిందో ఇక్కడ నోట్ చేయాల్సిన అవసరం ఉంది. నేను చాలా అమాయకురాలిని. ఫస్ట్ టైమ్ గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్నాను. గతంలో ఎన్నడూ ఇలాంటి దొంగపని చేయలేదు. యూట్యూబ్‌లో గోల్డ్ స్మగ్లింగ్ ఎలా చేయాలో నేర్చుకున్నాను. దాని ప్రకారమే బంగారం తరలించే పనికి ఒప్పుకున్నాను. అంతే తప్ప నాకెలాంటి పాపం తెలియదు. నేను చాలా మంచిదాన్ని అంటూ ఓ స్టేట్‌మెంట్ పోలీసులకు ఇచ్చింది. ఇంకో స్టేట్‌మెంట్‌లో ఎవడో తనను బ్లాక్‌మెయిల్ చేశాడని, బంగారం తరలిచ్చేలా తనపై ఒత్తిడి చేశాడని, అందుకే తానిలా చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది.రావుపై బీజేపీ ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె తన శరీరంలోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచి స్మగ్లింగ్ చేసిందన్నారు. "మంత్రులకు ఈ కేసుతో సంబంధం ఉంది. సెక్యూరిటీని దుర్వినియోగం చేశారు. శరీరం లోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచారు. కేంద్రం ఎవరిని కాపాడే ప్రయత్నం చేయలేదు. కస్టమ్స్ అధికారుల ప్రమేయం ఉంటే కచ్చితంగా వాళ్లపై కూడా చర్యలు ఉంటాయి" బసన్నగౌడ పాటిల్ వ్యాఖ్యానించారు.

# కెనడా సర్కార్ లో ఇద్దరు ఇండియన్స్



**న్యూఢిల్లీ. మార్చి 19,పెన్ పవర్:** అందమైన, ధనిక దేశం కెనడా. ఈ దేశానికి భారతీయులు విద్య, ఉద్యోగాల కోసం వెళ్తున్నారు. ఇక కెనడా జనాభాలో 6 శాతం సిక్కులు ఉన్నారు. ఆ దేశ ఎన్నికల్లో వీరి పాత్ర చాలా కీలకం. అయితే రెండేళ్ల క్రితం వరకు భారత్?కెనడా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పెట్టుబడులు, దౌత్యపరమైన సంబంధాలు బలంగా ఉండేవి. అయితే ఆ దేవంలో నిజ్జర్ అనే వేర్పాటువాది హత్యకు గురయ్యాడు. దీనికి భారతీ దౌత్య వేత్తలే కారణమని అప్పటి ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. విచారణ జరిపేందుకు సిద్ధమయ్యారు. దీంతో అప్రమత్తమైన భారత్.. దౌత్యాధికారులను వెనక్కి రప్పించింది. ఆ తర్వాత ట్రూడో కూడా విశ్వాసం కోల్పోయారు. దీంతో నూతన ప్రధానిని ఎన్నుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మార్క్ కార్నీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. కార్నీ కేబినెట్‌లో ఇద్దరు భారత సంతతి మహిళలు, అనితా ఆనంద్ మరియు కమల్ ఖేరా, మంత్రులుగా చోటు దక్కించుకున్నారు. ఈ క్యాబినెట్ మార్చి 14న ఒట్టావాలోని రిడో హాల్‌లో గవర్నర్ జనరల్ మేరీ సైమన్ అధ్యక్షతన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అధికారికంగా ప్రారంభమైందిఅనితా ఆనంద్ (58): ఆమె నావీన్యత, విజ్ఞానం మరియు పరిశ్రమల మంత్రిగా నియమితులయ్యారు. ఆమె 2019లో ఓక్‌విల్లె నుండి మొదటిసారి ఎంపీగా ఎన్నికై, గతంలో ట్రెజరీ బోర్డు అధ్యక్షురాలు, జాతీయ రక్షణ మంత్రి, మరియు పబ్లిక్ సర్వీసెస్ అండ్ ప్రొక్యూర్‌మెంట్ మంత్రిగా పనిచేశారు. నోవా స్కోటియాలో జన్మించిన ఆమె, టొరంటో విశ్వవిద్యాలయంలో చట్ట ఆచార్యురాలిగా పనిచేసిన న్యాయవాది

మరియు పరిశోధకురాలు.కమల్ ఖేరా(36): ఆమె ఆరోగ్య మంత్రిగా నియమితులయ్యారు. ఢిల్లీలో జన్మించిన కమల్, చిన్నతనంలో కెనడాకు వలస వచ్చి, 2015లో బ్రాంప్టన్ వెస్ట్ నుండి ఎంపీగా ఎన్నికైంది. ఆమె కెనడా పార్లమెంట్‌లో ఎన్నికైన అతి పిన్న వయస్కురాలైన మహిళల్లో ఒకరు. రిజిస్టర్డ్ నర్సుగా పనిచేసిన ఆమె, కోవిడ్?19 మొదటి వేవ్ సమయంలో బ్రాంప్టన్‌లోని ఆరోగ్య సంస్థల్లో స్వచ్ఛందంగా సేవలందించారు. గతంలో ఆమె సీనియర్స్ మంత్రిగా, అంతర్జాతీయ అభివృద్ధి, జాతీయ ఆదాయ శాఖలలో పార్లమెంటరీ సెక్రటరీగా పనిచేశారు.కార్నీ యొక్క క్యాబినెట్‌లో 13 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు, ఇది గత ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో యొక్క 37 మంది సభ్యుల బృందం కంటే చిన్నది. 'మేము ఈ క్షణానికి సరిపడే చిన్న, దృష్టి కేంద్రీకరించిన, అనుభవజ్ఞులైన బృందాన్ని రూపొందించాము' అని కార్నీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇద్దరు భారత సంతతి మంత్రులు గత ట్రూడో క్యాబినెట్ నుంచి తమ పదవులను కొనసాగిస్తున్నప్పటికీ, వేర్వేరు శాఖలకు మారారు.

# మంత్రి పదవికి ఇంకా టైముంది



**విజయవాడ, మార్చి 19, పెన్ పవర్:** నాగబాబుకు మంత్రి పదవి ఎప్పుడు? ఉగాదికి ఇస్తారా? లేకుంటే జూన్ లో పదవి ఇస్తారా? లేకుంటే మంత్రివర్గ విస్తరణ సమయంలో పదవి కేటాయిస్తారా? అన్నది ఇప్పుడు చర్చకు దారితీసింది. నాగబాబును క్యాబినెట్ లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు కొద్ది నెలల కిందట ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నాగబాబు ఏ సభలోను సభ్యుడు కారు. అందుకే ముందుగా ఎమ్మెల్సీ ని చేసి.. ఆపై మంత్రిని చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఎమ్మెల్సీ కావడంతో మంత్రి పదవి ఎప్పుడు ఇస్తారు అన్నది ప్రశ్న.మరోవైపు బిజెపికి ఒక మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ తెరపైకి వస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చారు. సంఖ్యాబలం బట్టి తమకు మరో మంత్రి పదవి ఇవ్వాలని బిజెపి పట్టుబడుతోంది. బిజెపికి ఒకే ఒక మంత్రి పదవి కేటాయించారు. కానీ ఆ పార్టీ నుంచి దాదాపు 8 మంది గెలిచారు. సుజనా చౌదరి తో పాటు విష్ణుకుమార్ రాజు మంత్రి పదవి ఆశిస్తున్నారు. క్యాబినెట్ లో ఉన్నది ఒకే ఒక్క మంత్రి పదవి. అందుకే ఆ పదవి జనసేనకు ఇవ్వాలా? బిజెపికి ఇవ్వాలా? అనే ఆలోచనలో ఉన్నారు చంద్రబాబు.అయితే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలంటే తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలి. అయితే అది ఇప్పుడు ఇస్తారా? కొద్ది కొద్ది రోజులపాటు ఆగిన తర్వాత ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం క్యాబినెట్లో ఉన్న మంత్రులు పదిమంది కొత్తగా గెలిచినవారే. రెండున్నర ఏళ్ల తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అప్పట్లో సీనియర్లకు అవకాశం కల్పించి జూనియర్లకు పక్కన పెడతారని కూడా టాక్ నడుస్తోంది. అయితే అంతవరకు మంత్రి పదవి అందని ద్రాక్షగా ఉంటుందన్నది ఒకసారి కొత్త టాక్.నాగబాబు ఇటీవల ఎమ్మెల్సీ అయ్యారు. ఆయన పదవీకాలం ఆరేళ్లు. అందుకే మంత్రివర్గ విస్తరణ వరకు ఆయనకు వెయిట్ చేయిస్తారని తెలుస్తోంది. అప్పట్లో 25 మంది మంత్రుల్లో సగానికి పైగా ఉద్వాసన చెబుతారని.. వారి బదులు సీనియర్లకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఈ లెక్కన నాగబాబు అప్పటివరకు ఆగాల్సిందేనని కూటమి వర్గాలు చెబుతున్నాయి. అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# లోకేశ్ కు పార్టీలో భారీ ఇమేజ్



**విజయవాడ, మార్చి 19 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ఇప్పుడు క్యాడర్ కు ఆశాజనకంగా ఉన్నారు. లోకేశ్ తోనే సాధ్యమవతుందని క్యాడర్ బలంగా నమ్ముతుంది. చంద్రబాబు నాయుడు చట్టాలు, చట్టుబండలంటూ కాలయాపన చేస్తారని, లోకేశ్ మాత్రం గత వైసీపీ ప్రభుత్వంలో తమపై జరిగిన కక్ష సాధింపు చర్యలకు దిగిన దానికి ప్రతీకారం తీర్చుకోవాలంటే నారా లోకేశ్ వల్లనే సాధ్యమవుతుందని గట్టిగా విశ్వసిస్తున్నారు. లోకేశ్ ఏడాదిన్నర పాటు యువగళం పాదయాత్ర జరిపినప్పుడు కూడా క్యాడర్ కు దగ్గరయ్యారని, వారి మనోభావాలను తెలుసుకుని వీలయినంత త్వరగానే క్యాడర్ ను తృప్తి పర్చేందుకు ప్రయత్నిస్తారని చెబుతున్నారు. టీడీపీ సోషల్ మీడియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మే నెలలో కడపలో జరగనున్న మహానాడులో లోకేశ్ కు కీలక బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ కూడా వినిపిస్తుంది. రాజధాని పనులను గత ప్రభుత్వ హయాంలో... గత ప్రభుత్వ హయాంలో అనేక మంది కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారు. ఊళ్లను వదిలి పారిపోయారు. అక్రమ కేసుల్లో ఇరుక్కున్నారు. జైళ్లకు వెళ్లి వచ్చారు. యువగళం పాదయాత్రలోనూ, తర్వాత ప్రతి ఎన్నికల ప్రచార సభలోనూ లోకేశ్ బదులుకు బదులు తీర్చుకుంటానని హెచ్చరించారు. వడ్డీతో సహా చెల్లిస్తామని వార్నింగ్ ఇచ్చారు. రెడ్ బుక్ తయారవతుందని, అందులో జాబితా ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేస్తూ క్యాడర్ ను పోలింగ్ కేంద్రాల వైపునకు వేగంగా నడపగలిగారు. లోకేశ్ వల్ల

సాధ్యమవుతుందని క్యాడర్ కూడా నమ్మింది. చంద్రబాబు ఊరుకున్నప్పటికీ లోకేశ్ ఊరుకోరని, తమను వేధించేవారిని వరసగా జైలుకు పంపేందుకు నారా లోకేశ్ వెనుకాడరని క్యాడర్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.చంద్రబాబు నాయుడు ఒకింత ఆలోచన చేస్తారు. రాజకీయంగానే కాకుండా ఆయన ప్రతీకారం వంటి వాటికంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికే ఎక్కువ మొగ్గు చూపుతారు. చంద్రబాబు నాయుడును కూడా గత ప్రభుత్వం వదల్లేదని, అలాంటి వారిని కూటమి ప్రభుత్వం వచ్చి పది నెలలవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని క్యాడర్ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఒకరకంగా చంద్రబాబుకు యాంటీగా పోస్టులు పెడుతున్నారు. అదే లోకేశ్ విషయానికి వచ్చే సరికి లోకేశ్ ఖచ్చితంగా తమకు న్యాయం చేస్తారంటూ నమ్ముతున్నారు. అందుకే క్యాడర్ లో రోజురోజుకూ లోకేశ్ కు ఇమేజ్ మరింత పెరుగుతుంది. చంద్రబాబుకు కూడా కావల్సింది అదే కావడంతో టీడీపీ క్యాడర్ లో మరింత ఉత్సాహం కనపడుతుంది.

# వెంటాడుతున్న పాపాలు

**తిరుపతి, మార్చి 19, పెన్ పవర్:** సరిగ్గా రెండేళ్ల క్రితం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. ఆరోజే వైసీపీ ఓటమి ఖరారయింది. 2022 జులై లేదా ఆగస్టు నెలలో నలుగురైదుగురితో ఒక కీలక మీటింగ్ .. నాకు సన్నిహితుడైన ఒక అన్న నువ్వు కచ్చితంగా రావాలి అని తీసుకెళ్లాడు.. 2023 మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద చర్చ నడిచింది.. అధికారపార్టీ పరిస్థితి బాగాలేదు అని అందరి అభిప్రాయం.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురు దెబ్బ తగులుతుందని తేల్చి చెప్పారు.. ఆ కీలక నేత మాత్రం సర్లే చూద్దాం అంటూనే అయినా ఏమవుతుందిలే అనేశారు. ఈ మీటింగ్ జరిగిన రెండు నెలల తరువాత ఊహించని అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలోకి వచ్చారు..పశ్చిమ రాయలసీమ మరియు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇద్దరూ నాకు సన్నిహితులే. రాజధాని పనులను సొంత ప్లానింగ్ తోనే... మరోవైపు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రచారం మీద మంచి రిపోర్ట్ అందుతుంది.. మంచి ప్లానింగ్ ,ఓట్ల ఎన్ రోల్ మెంట్ , ప్రతి మండల కేంద్రంలో ఆయన టీమ్ తరుపున మీటింగులు పెట్టడం .. పని బాగుంది.. ఎక్కడ కూడా టీడీపీ పెద్ద స్థాయి నాయకుల మీద ఆధారపడకుండా ఆయన టీమ్ పనిచేసుకుంటూ వెళ్తుంది.. గెలుపుకు ఏమి చేయాలో అది చేస్తున్నారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో వ్యక్తిగత పరిచయం లేదు కానీ ఆయన క్లాస్ మేట్స్ ,మిత్రులు చాలా మంది నాకు ఫ్రెండ్స్ .. మా శంకరన్న ,బి టెక్ రవి ఁ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి క్లాస్ మేట్స్ .. సో రాంగోపాల్ రెడ్డి గురించి బాగా తెలుసు మరో వైపు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చిన్నప్పుడు అంటే తాను చదివేటప్పుడు తెలుసు.. వాళ్ళ మేనబావ నాకు ఇంటర్లో క్లాస్ మేట్.. శ్రీకాంత్ తండ్రి ఈనాడు రామయ్య గురించి కూడా అప్పటి నుంచే తెలుసు.. ఈనాడు రామయ్య దగ్గుబాటి చంద్రబాబు వర్గాల వైరం మధ్య నలిగిపోయి ఏ పదవి పొందలేకపోయారు కానీ జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి.. మా మార్కాపురం కూడా తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కిందికే వస్తుంది.. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా కుటుంబం కీలకంగా పనిచేస్తుంది.. మొదటి ఎమ్మెల్సీ (2007)విటపు బాలసుబ్రహ్మణ్యం మా తండ్రి కాలేజ్ మేట్స్. 2023 జనవరి వచ్చింది.. అధికార వైసీపీ అభ్యర్థుల ప్రచారం ఎవరికీ అర్థం కాలేదు.. ఒక నియోజకవర్గం పోవటం స్థానిక ఎమ్మెల్యేతో కలసి వంద రెండు వందల మందితో మీటింగ్ పెట్టటం జగన్ కోసం ఓటు వేయండని అడగటం.. ఒక టీమ్ కానీ వార్ రూమ్ కానీ లేకుండా ప్రచారం జరిగింది.. టీడీపీ అభ్యర్థుల గెలుపు జనవరికే నిర్ధారణ అయ్యింది.. అనుకున్నట్లే సరిగ్గా రెండేళ్ల కిందట ఇదే రోజు. 18 మార్చి 2023న కౌంటింగ్ జరిగింది ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మూడు వైసీపీ ఓడిపోయింది. విద్యా శాఖలో ఒక కీలక అధికారి ప్లానింగ్ వలన టీచర్స్ ఎమ్మెల్సీ లు రెండు వైసీపీ గెలిచింది.సరే.. ఎందుకు ఓడిపోయాం అని అంతర్మధనం జరిగిందా అంటే నాకు తెలిసి లేదు... మా ఓటర్లు వేరే ఉన్నారు అని సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముందు అన్నారు.. అది సజ్జల గారి నిజమైన అభిప్రాయం కాకపోవచ్చు.. మీడియాకు ఏదో ఒక సమాధానం చెప్పాలి కాబట్టి ఆమాట అన్నారనిపించింది.. అప్పటి నుంచే పునాదులు... 2023 జనవరి నుంచే వైసీపీ ఓటమికి పునాదులు పడ్డాయి.. అప్పటి నుంచి టీడీపీ ప్రతి స్టెప్ 2024 అసెంబ్లీ ఎన్నికల గెలుపు వైపే పడింది.. వైసీపీ 2023 జనవరిలో మేలుకొని ఉంటే గెలిచినా గెలవకున్నా ఇంత ఘోరమైన ఓటమి పాలయ్యేది కాదు .మొన్న మార్చి రెండో తేదీన టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిని ఒక పెళ్ళిలో కలిసి మాట్లాడాను.. నాలుగో తారీఖున కౌంటింగ్ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద ఆయన అభిప్రాయం అడిగాను .. గుంటూరు-కృష్ణా ఁ గోదావరి గ్రాడ్యుయేట్ గెలుస్తాం, ఉత్తరాంధ్ర టీచర్స్ ఓడిపోతాం అని చెప్పారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గోదావరి ఎమ్మెల్సీ ఎన్నికకు, కంచర్ల శ్రీకాంత్ గుంటూరు-కృష్ణా ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంచార్జులుగా పనిచేశారు.. ఉత్తరాంధ్ర టీచర్స్ లో అభ్యర్థి వీరి మాట వినలేదు.. అందుకే ఓడిపోతాం అని ఆయన అంచనా.. ఆయన అంచనాలు నిజమయ్యాయి.. పోలింగ్ రోజున... గుంటూరు-కృష్ణ పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణ్ రావు నాకు ,మా అన్నకు చాలా కాలంగా పరిచయం.. ప్రతి ఎన్నికకు ఆయనకు మేము చేయగల మద్దతు ఇస్తాం.. మొన్న కూడా ఫిబ్రవరి పదిహేనున కలిశాను .. టీడీపీ బలాన్ని తట్టుకోగలమా అనే అనుమానం అందరిలో ఉంది. అనుకున్నట్లే పోలింగ్ రోజు అధికారపార్టీ బలాన్ని చూపించింది.. సార్ ఓడిపోయిన రెండుసార్లు టీడీపీ అభ్యర్థి మీదనే కావటం విశేషం. ఉత్తరాంధ్ర టీచర్స్ ఓటమి ప్రభుత్వానికి టీచర్లు కర్రు కాల్చి వాత పెట్టారు అని నాటి ప్రతిపక్షం విమర్శించింది. ఈ మూడు అంటే టీడీపీ గెలిచిన రెండు గ్రాడ్యుయేట్ , ఓడిపోయిన టీచర్స్ ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వం మీద ప్రజా అభిప్రాయంగా చూడవలసిన అవసరం లేదు. సమర్థులైన నాయకులు.. ప్రభుత్వ పనితీరు అద్భుతంగా ఉంది కాబట్టి గెలిచారనో ప్రభుత్వ పనితీరు బాగాలేదు అందుకే టీచర్స్ ఓడించారనో భావించవలసిన అవసరం లేదు..ఆ స్థాయి అభిప్రాయలు గ్రౌండ్లో ఇంకా ఏర్పడలేదు. టీడీపీ ఎన్నికలను ఎంత సీరియస్ గా తీసుకుంటుంది ఁ ఏ స్థాయిలో ఎన్నికలు చేయగలదో ఈ ఫలితాలు చెబుతాయి.భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఁ కంచర్ల శ్రీకాంత్ రూపంలో మాత్రం టీడీపీకి ఎన్నికలు చేయగలిగిన ఇద్దరు సమర్థమైన నాయకులు దొరికారు ... పూర్వ ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన కంచర్ల శ్రీకాంత్ మూడేళ్ళ నుంచీ కుప్పంలోనే కాపురం ఉంటూ చంద్రబాబు గారి ఎన్నిక కోసం పనిచేశారు.. ఇప్పుడు కూడా అక్కడే ఉంటున్నారు.

## లయోలాకు అటానమస్ రద్దు...

**విజయవాడ, మార్చి 19, పెన్ పవర్:** విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను కృష్ణా యూనివర్శిటీ రద్దు చేసింది. కృష్ణా యూనివర్శిటీ నియమించిన కమిటీ విచారణలో పలు లోపాలను గుర్తించడంతో అటానమస్ హోదాను రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. లయోలా కాలేజీలో అకడమిక్, ఎగ్జామినేషన్స్, ఫైనాన్షియల్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలపై కృష్ణా యూనివర్శిటీ కొద్ది నెలల క్రితం విచారణకు ఆదేశించింది. కమిటీ దర్యాప్తులో పలు ఉల్లంఘనలు గుర్తించారు.యూజీసీ నియమనిబంధనలు ఉల్లంఘించినట్టు తేలడంతో ఆంధ్రా లయోలా కాలేజీ స్వతంత్ర హోదాను రద్దు చేసి కృష్ణా యూనివర్శిటీ అనుబంధ కళాశాలగా పరిగణించనున్నట్టు పేర్కొన్నారు.ఆంధ్రా లయోలా కాలేజీకి సంబంధించిన అకడమిక్, అడ్మినిస్ట్రేషన్, కోర్సులు, ఫీజుల వివరాలు, పరీక్షలకు సంబంధించిన డాక్యుమెంట్స్, సర్టిఫికెట్స్‌లను పది రోజుల్లో యూనివర్శిటీకి అప్పగించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిగిలిన అఫిలియేటెడ్ కాలేజీలతో పాటు విద్యార్థులకు పరీక్షలను నిర్వహించాలని రిజిస్ట్రార్ ఆదేశించారు.విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను రద్దు చేయడానికి యూజీసీ నియమ నిబంధనలు పాటించకపోవడం కారణంగా చెబుతున్నా అసలు కారణం మాత్రం కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించ పోవడంగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా లయోలా కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించాలంటూ స్థానికులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇందుకు కాలేజీ యాజమాన్యం నిరాకరిస్తోంది.ఈ వివాదంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకున్నా ఫలితం లేకపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయ స్థాయిలో రాజీ కుదిర్చేందుకు ప్రయత్నాలు కూడా చేసింది. సమీపంలో ఉన్న ప్రభుత్వ కాలేజీల్లో కాకుండా ప్రైవేట్ కాలేజీ స్థలంలో వాకింగ్ కోసం పట్టుబడుతున్నారని లయోలా అభ్యంతరం తెలిపింది.నగరం మధ్యలో ఉన్న ఆంధ్రా లయోలా కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతి కోసం వాకర్ సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నాయి. సున్నితమైన ఈ వ్యవహారంలో ప్రభుత్వం నెలల తరబడి ఉదాసీనంగా వ్యవహరించడంతో ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. నగరం మధ్యలో ఉన్న ఈ కాలేజీ దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది.1950వ దశకంలో మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం అవతరించే సమయంలో లయోలా కాలేజీకి అంకురార్పణ జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటైన ఈ విద్య సంస్థ ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమ కళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. క్యాథలిక్ మైనార్టీ విద్యా సంస్థగా.. జెస్యూట్ మిషనరీల ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నడుస్తున్న లయోలా అనుబంధ సంస్థల్లో ఆంధ్రా లయోలా కాలేజీ ఒకటి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం మద్రాసు వెళ్లాల్సిన రోజుల్లో విజయవాడ కేంద్రంగా తెలుగు ప్రజల కోసం ఈ కాలేజీని ఏర్పాటు చేశారు. అప్పట్లో విద్య ప్రాధాన్యతను గుర్తించిన విజయవాడ నగరానికి చెందిన ప్రముఖులు, భూస్వాములు ఈ సంస్థకు భూములను సేకరించడానికి సహకరించారు. కాలేజీ నిర్మాణానికి దేశవిదేశాల నుంచి ఎంతోమంది దాతలు ఉదారంగా విరాళాలు ఇచ్చారు.ఒకప్పుడు విజయవాడ నగరానికి దూరంగా ఉన్న లయోలా కాలేజీ పట్టణీకరణ నేపథ్యంలో ప్రస్తుతం విజయవాడ నగరం మధ్యలోకి చేరింది. చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాలేజీలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, సాంస్కృతిక కేంద్రాలు ఉన్నాయి. అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే కేంద్రం కూడా ఉంది. కాలేజీ ఆవరణలో ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వేర్వేరుగా హాస్టళ్లు ఉన్నాయి. డిగ్రీ, పీజీ విద్యార్థినులకు కూడా హాస్టళ్లు ఉన్నాయి. విద్యార్థినుల భద్రతా కోణంలో కూడా లయోలా వాకర్ల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తోంది.కాలేజీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలు కొన్నేళ్లుగా కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేస్తున్నారు. మొదట్లో పదుల సంఖ్యలో ఉన్న వాకర్లు ఇప్పుడు వందల సంఖ్యకు చేరుకున్నారు. కోవిడ్ 19 ప్రబలిన తర్వాత కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేయడంపై కాలేజీ యాజమాన్యం ఆంక్షలు విధించింది.వాకింగ్‌కు అనుమతించకపోవడంతో వాకర్ అసోసియేషన్లు? పోలీసులకు, ప్రభుత్వ శాఖలకు, స్థానిక రాజకీయ నాయకులకు ఫిర్యాదు చేయడంతో కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతించాలని తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనట్టు లయోలా గతంలో ఆరోపించింది. ఈ క్రమంలో కాలేజీ యాజమాన్యం కళాశాల ప్రాంగణంలోకి ప్రైవేట్ వ్యక్తులను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దీంతో వివాదం మొదలైంది. క్రమంగా ఇది కాస్త రాజకీయ రగడగా మారింది.లయోలా కాలేజీ గ్రౌండ్స్‌లోకి వాకర్లను అనుమతించే విషయంలో వివాదం కొనసాగుతుండగానే కాలేజీ వ్యవహారాలపై యూనివర్శిటీకి ఫిర్యాదులు అందాయి. యూజీసీ అనుమతులు పునరుద్దరించక పోవడంతో పాటు పరీక్షల నిర్వహణ, నిధుల దుర్వినియోగం వంటి అభియోగాలపై కృష్ణా యూనివర్శిటీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలో కాలేజీ అటానమస్ హోదాను రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

## రాష్ట్రం యూనిట్ గా ఎస్సీ వర్గీకరణ



**కాకినాడ, మార్చి 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ నివేదికకు ఏపీ క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రాష్ట్రం మొత్తం యూనిట్‌గా రిజర్వేషన్లను అమలు చేయనున్నారుతాజా నిర్ణయం ప్రకారం ఏపీలో ఏ, బీ, సీ కేటగిరీలుగా రిజర్వేషన్ అమలు చేస్తారు. ఏ క్యాటగిరీలో రెల్లి, ఉపకులాలకు 1%, మాల, ఉపకులాలకు 7.5 శాతం, మాదిగ, ఉపకులాలకు 6.5%. రిజర్వేషన్లకు మంత్రుల సంఘం సిఫారసుల్ని క్యాబినెట్ ఆమోదం తెలిపింది. క్యాబినెట్ నిర్ణయంపై మార్చి 20న అసెంబ్లీలో చర్చించి ఆ తీర్మానాన్నిజాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపుతారు.ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా అమలు చేయాలని భావించినా 2021 జనాభా లెక్కలు జరగక పోవడంతో 2011 జనాభా లెక్కల ప్రకారమే వర్గీకరణ చేపడతారు. తాజా అంచనాలు లేకుండా జిల్లా యూనిట్ అమలు చేయడంపై అభ్యంతరాల నేపథ్యంలో రాష్ట్రం మొత్తాన్ని యూనిట్‌గా పరిగణిస్తారు. ఉమ్మడి జిల్లాలను 26 జిల్లాలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఏపీలో కొత్త జిల్లాల్లో ఎస్సీల జనాభాపై కచ్చితమైన సమాచారం లేనందున రాష్ట్రం యూనిట్ గా అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 2026 జనాభా గణన తర్వాత వర్గీకరణను జిల్లా యూనిట్ అమలు చేసే విషయాన్ని పరిశీలిస్తారు. ఏ- కేటగిరీలో రెల్లి, ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్.. బీ కేటగిరీలో మాదిగ, ఉపకులాలకు 6.5 శాతం.. సీ కేట గిరీలో మాల, ఉపకులాలకు 7.5 శాతం రిజ ర్వేషను ప్రతిపాదిస్తూ రాజీవ్ రంజన్ మిశ్ర నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ రాష్ట్ర ప్రభు త్వానికి ప్రతిపాదించింది.ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపులో జాప్యం, తదితర అంశాలన్నింటినీ పరిశీలించిన తర్వాత రాష్ట్రం యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఏక సభ్య కమిషన్ నివేదికపై ఈ నెల 20న అసెంబ్లీలో చర్చించను న్నారు. బేడ, బుడగ జంగాలను రెల్లి కేటగిరీ కింద చేర్చే అంశంపై కూడా అసెంబ్లీలో చర్చి స్తారు.ఏపీలో ఎస్సీ వర్గీకరణపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. మాల ఉపకులాలు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయి. జిల్లా యూనిట్ అమలు చేయాలని కొందరు ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి సూచించారు. రాజీవ్‌రంజన్ మిశ్రా నివేదిక, ఆ నివేదికపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించారు.గత ఏడాది నవంబరు 15న ఏకసభ్య కమిషన్‌ను నియమించిన ప్రభుత్వం 2 నెలల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా రాష్ట్రంలోని ఆయా వర్గాల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. 13 ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ సంఘాలు, మేధావులు, ఉద్యోగుల నుంచి వినతులు తీసుకున్నారు. ఎస్సీల్లోని అన్ని ఉపకులాల నేతలు, ఉద్యోగ సంఘాలతో చర్చించారు. కొన్నిచోట్ల వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు వినతిపత్రాలు అందించారు.ఏడాది నవంబరు 7న సచివాలయంలో 23 మంది కూటమి దళిత ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతోపాటు ఎన్నికల హామీపై కూడా వారితో చర్చించారు. జనాభా దామాషా పద్ధతిలో జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ అమలు చేస్తామని అప్పట్లో చంద్రబాబు ప్రకటించారుఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్.. వైసీపీ ప్రభుత్వం వలంటీర్ల ద్వారా చేపట్టిన ఎస్సీ జనాభా గణనను ప్రాతిపదికగా చేసుకుంది. ఆ సర్వే సమగ్రంగా జరగలేదని ఫిర్యాదులు వచ్చాయి. సర్వేను తిరిగి చేపట్టాలని ఎస్సీ మాల వర్గం డిమాండ్ చేస్తోంది.కొత్తగా పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్ల పరిమితిని పెంచడం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల సర్వేను పరిగణనలోకి తీసుకోకుండా సమగ్రంగా సర్వే చేపట్టాలని కోరుతున్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో కాకుండా కమిషన్ ఉమ్మడి 13 జిల్లాల్లోనే పర్యటించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

## వరల్డ్ కప్ గెలిచినప్పుడు ఆరు రోజుల పిల్లోడు.. ఇప్పుడు ధోనీతోనే ఐపీఎల్ ఆడుతున్నాడు!




**హైదరాబాద్ పెన్ పవర్:** సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా ముగిసిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో 13 ఏళ్లు కుర్రాడు వైభవ్ సూర్యవంశీ అందరి దృష్టి ఆకర్షించాడు. రూ.30 లక్షల బేస్ ప్రైజ్?తో వేలంలో కి వచ్చిన ఈ యువ క్రికెటర్?ను రాజస్థాన్ రాయల్స్ కోటీ పది లక్షలకు దక్కించుకుంది. ఐపీఎల్ లో జాక్ పాట్ కొట్టిన ఈ పదమూడేళ్ల చిచ్చర పిడుగు కోటీ పది లక్షలకు అమ్ముడుపోవడం క్రీడా వర్గాల్లో సంచలనంగా మారింది. అతని గురించి అందరూ ఆరా తీయడం మొదలు పెట్టారు పెట్టారు. ఐపీఎల్ 2025 సీజన్ లో డెబ్యూ చేసేందుకు సిద్ధమయ్యాడు. 13 ఏళ్ళ వయసులో వైభవ్ సూర్యవంశీ 2011 లో ఇండియా వరల్డ్ కప్ గెలిచినప్పుడు కేవలం ఆరు రోజుల పిల్లోడు కావడం విశేషం. అప్పుడు భారత కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో భారత్ వరల్డ్ కప్ గెలుచుకోవడంతో 28 ఏళ్ళ నిరీక్షణకు తెర పడింది. అప్పుడు ధోనీ వయసు 30 సంవత్సరాలు కాగా.. సూర్యవంశీ వయసు కేవలం 6 రోజులు. ఇదిలా ఉంటే ఇప్పుడు సూర్య వంశీ ధోనీతో ఐపీఎల్ ఆడుతుండడం విశేషం. ఈ ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ ధోనీ, వైభవ్ మధ్య 30 సంవత్సరాలు గ్యాప్ ఉంది. ప్రస్తుతం ధోనీ వయసు 43 సంవత్సరాలు కాగా.. వైభవ్ వయసు 13 సంవత్సరాలు. మరో మూడు నెలల్లో జరగనున్న ఐపీఎల్ 2025 సీజన్ లో ధోనీ అతి పెద్ద వయస్కుడిగా చెన్నై సూపర్ కింగ్స్ తరపున బరిలోకి దిగుతున్నాడు. మరోవైపు వైభవ్ సూర్యవంశీ అతి పిన్న వయస్కుడిగా రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడబోతున్నాడు. ఐపీఎల్ (2025) టోర్నీ మార్చి 22న ప్రారంభమై మే 25న ముగియనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరుగుతాయి. ఇందులో 12 డబుల్-హెడర్ మ్యాచ్‌లు. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ం , రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ఈడెన్‌గార్డెన్స్ వేదిక.

### ఎవరీ వైభవ్ సూర్యవంశీ..?

సూర్యవంశీ స్వస్థలం.. బీహార్‌లోని తాజ్‌పూర్ గ్రామం. ఇది సమస్తిపూర్ నుండి 17 కిలోమీటర్ల దూరంలో ఉంది. తండ్రి పేరు.. సంజీవ్ సూర్యవంశీ. 2011, మార్చి 27న జన్మించిన ఈ బుడతడు.. నాలుగేళ్ళ వయస్సులో మొదటిసారి బ్యాట్ పట్టాడు. క్రికెట్ పట్ల అతని మక్కువను చూసి ఆశ్చర్యపోయిన తండ్రి సంజీవ్.. కుమారుడి కోసం సొంత ఆట స్థలాన్ని నిర్మించారు. అక్కడే అతనికి రోజంతా గడిచిపోయేది. ఇరుగుపొరుగు వారితో కలిసి అక్కడ ప్రాక్టీస్ చేసేవాడు. వైభవ్‌కు ఎనిమిదేళ్ళ వచ్చేసరికి తండ్రి అతన్ని సమస్తిపూర్‌లోని ఓ క్రికెట్ అకాడమీలో చేర్పించాడు. అక్కడ రెండున్నరేళ్ల శిక్షణ అనంతరం పదేళ్ల ప్రాయానికి అండర్- 16 క్రికెట్‌లోకి ప్రవేశించాడు. పదేళ్ల వయస్సులోనే వైభవ్.. బీహార్ అంతటా వివిధ స్థానిక టోర్నమెంట్లలో ఆడుతూ ఔరా అనిపించాడు. హేమన్ ట్రోఫీ, అంతర్-జిల్లా టోర్నమెంట్లలో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 8 మ్యాచ్‌లలో దాదాపు 800 పరుగులు చేశాడు. అదే ఫామ్‌ను వినూ మన్కడ్ ట్రోఫీలోన్యూ కొనసాగించాడు. 5 మ్యాచ్‌ల్లో 400కు పైగా పరుగులు చేశాడు. ఇక్కడే అతని దిశ తిరిగింది. బీహార్ బోర్డు దృష్టిలో పడ్డాడు.

## రూల్స్ మార్చేదే లేదంటున్న బీసీసీఐ.. కపిల్, కోహ్లీ చెప్పినా వినలేదుగా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్ గవాస్కర్ సిరీస్ లో భారత్ 1-3 తేడాతో ఓడిపోయింది. ఈ ఘోర ఓటమితో బీసీసీఐ ఆటగాళ్లపై కఠిన రూల్స్ విధించింది. వరుసగా టెస్టుల్లో ఓడుతున్నా.. పరుగులు చేయడంలో విఫలమవుతున్నా భారత క్రికెటర్లలో ఎటువంటి నిరుత్సాహం కనిపించలేదు. ఆహ్ పోతే పోయిందిలే అన్నట్టు పెళ్లాం, పిల్లలతో కలిసి సిడ్నీ, బ్రిస్బేన్ నగర వీధుల్లో ఎంజాయ్ చేశారు. ఇటువంటి వాటిపై పదే పదే విమర్శలు వస్తుండటంతో బీసీసీఐ అప్రమత్తం అయ్యింది. 45 రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం జరిగే విదేశీ పర్యటనలో ఆటగాళ్ల కుటుంబ సభ్యులు ఆటగాళ్లతో రెండు వారాల కంటే ఎక్కువ ప్రయాణించడానికి అనుమతించబడరు. బీసీసీఐ విధించిన ఈ రూల్ తో ఆటగాళ్లు సంతోషంగా లేరు. విరాట్ కోహ్లీతో సహా చాలా అంది ఆటగాళ్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ బీసీసీఐ ఈ రూల్ తొలిసారి విధించగా ఆటగాళ్లు నిరాశకు గురయ్యారు. కపిల్ దేవ్ లాంటి దిగ్గజాలు కుటుంబ సభ్యుల విషయంలో బీసీసీఐ బ్యాలెన్సింగ్ విధానం ఆలోచించాలని కోరాడు. అయితే ఎవరు ఎన్ని చెప్పినా ఏమనుకున్నా బీసీసీఐ మాత్రం తమ వైఖరిని మార్చుకోలేదు. ప్రస్తుతానికి కుటుంబ విధానంలో విధించిన పరిమితులపై ఎటువంటి మార్పులు ఉండవని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. ఆటగాళ్లు, కోచ్‌లు, మేనేజర్లు, సహాయక సిబ్బంది ప్రయోజనాల కోసం %బూూ%లు రూపొందించబడ్డాయని.. కొంతమంది ఆటగాళ్లకు దీనిపై భిన్నమైన అభిప్రాయం ఉన్నప్పటికీ బీసీసీఐ ఎలాంటి మార్పుల గురించి ఆలోచించడం లేదని ఆయన తెలిపారు. ప్రస్తుత విధానం చెక్కుచెదరకుండా ఉంటుందని.. ఇది దేశానికి, మన సంస్థ బీసీసీఐకి చాలా ముఖ్యమైనదని సైకియా క్లారిటీ ఇచ్చారు. అందరి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అమలు చేయబడిందని బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా బుధవారం (మార్చి 19) క్రిక్‌బజ్‌తో అన్నారు.

## అప్పుడు విరాట్ కోహ్లీ టీమ్ మేట్..వరల్డ్ కప్ ఫైనల్ టాప్ స్కోరర్.. ఇప్పుడు ఐపీఎల్ అంపైర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టీమ్ మేట్ ఐపీఎల్ 2025లో అంపైర్ గా అరంగేట్రం చేయబోతున్నాడు. 2008లో కోహ్లీ కెప్టెన్సీలో అండర్-19 వరల్డ్ కప్ ఆడిన తన్మయ్ శ్రీవాస్తవ ఐపీఎల్ లో తొలి సారి అంపైర్ గా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అంతేకాదు అతను ఐపీఎల్‌లో రెండు సీజన్లు కూడా ఆడాడు. శ్రీవాస్తవ దేశీయ క్రికెట్‌లో రెగ్యులర్ అంపైర్‌గా కొనసాగుతున్నాడు. సర్టిఫైడ్ లెవల్-2 కోచ్‌గా కూడా ఉన్నాడు. శ్రీవాస్తవకు ఈ ఘనత దక్కినందుకు ఉత్తర ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (%ఖూజూూ%) అభినందనలు తెలిపింది. "నిజమైన ఆటగాడు ఎప్పుడూ మైదానాన్ని వదిలి వెళ్ళడు. క్రికెట్ పై ఇష్టంతో ఐపీఎల్ లో కొత్త టోపీ ధరిస్తున్నందుకు తన్మయ్ శ్రీవాస్తవకు శుభాకాంక్షలు!" అని ఉత్తర ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సోషల్ మీడియాలు అభినందనలు తెలిపింది. 30 ఏళ్లకు ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన శ్రీవాస్తవ వెంటనే కోచింగ్, దేశీయ క్రికెట్‌లో అఫిషియేటింగ్‌గా చేరాడు.ఐపీఎల్ లో తక్కువ మ్యాచ్ లే ఆడినప్పటికీ శ్రీవాస్తవ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అదరగొట్టాడు. 90 రెడ్-బాల్ మ్యాచ్‌ల్లో 4,918 పరుగులు చేసిన అద్భుతమైన రికార్డ్ ఉంది. శ్రీవాస్తవ 2008, 2009 ఐపీఎల్ లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున ఆడాడు. కేవలం మూడు ఇన్నింగ్స్‌లలో మాత్రమే అతనికి బ్యాటింగ్ అవకాశం వచ్చిన అతను కేవలం ఎనిమిది పరుగులు మాత్రమే చేశాడు. శ్రీవాస్తవ అండర్ 19 వరల్డ్ కప్ ఫైనల్లో టాప్ స్కోరర్ కావడం విశేషం. అప్పటి జట్టులో విరాట్ కోహ్లీ, మనీష్ పాండే , రవీంద్ర జడేజాలు కూడా ఉన్నారు. ఫైనల్లో శ్రీవాస్తవ 74 బంతుల్లో 46 పరుగులు చేశాడు. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాపై ఇండియా 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.

## కాక పుట్టించిన బ్యూటీ మరో బిగ్ ఆఫర్!

కాస్మో ఇండియా ముఖచిత్రంపై అలయ ఎఫ్ వైబ్రంట్ జర్నీ





కోలీవుడ్ స్టార్ శింబు సోలో గా సినిమాలు చేస్తూనే స్టార్ హీరోల చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే గత ఏడాది మాత్రం ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. ప్రస్తుతం కమల్ హాసన్ తో కలిసి %-%థగ్ లైఫ్%-% లో నటిస్తున్నాడు. అధికారికంగా చేతిలో ఉంది ఈ సినిమా ఒక్కటే. ఈనేపథ్యంలో తాజాగా శింబు 49వ చిత్రం ఖరారైంది. %-%పార్కింగ్%-% ఫేం రామ్ కుమార్ బాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దావన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఇది ఒక డిఫరెంట్ స్టోరీతో తెరకెక్కుతోందని చిత్ర వర్గాలు అంటున్నాయి. ఇందులో హీరోయిన్ గా డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ ని ఎంపిక చేసారు. దీంతో అమ్మడికిది బిగ్ ఛాన్స్ గా మారింది. డ్రాగన్ విజయంతో కోలీవుడ్ సహా టాలీవుడ్ లో సంచలనమైన సంగతి తెలిసిందే. అందం.. అభినయం బోల్డ్ అప్పిరియన్స్ తో ఇప్పటికే యువత అటెన్షన్ డ్రా చేసింది.

ఇంటర్నెట్ సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో హీటెక్కిస్తుంది. దీంతో ఇప్పటికే రెండు తెలుగు సినిమాలకు కూడా సైన్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. ఆ రెండు డ్రాగన్ తర్వాత వచ్చిన అవకాశాలే. తాజాగా శింబు సినిమాలో ఛాన్స్ రావడంతో? కయాదు కెరీర్ టర్నింగ్ ఛాన్స్ గా మారే అవకాశం లేకపోలేదు. శింబుతో హీరోయిన్ గా చేసిన భామలు కాలక్రమంలో అగ్ర హీరోయిన్లుగా ఎదిగారు.ఈ నేపథ్యంలో కయాదు కూడా ఆ రేంజ్ కి చేరుకోవాలని నెటి జనులు కోరుకుంటున్నారు. కయాదు లోహర్ తెలుగులో మూడు ఏళ్ల క్రితమే శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన %-%అల్లూరి%-% లో నటించింది. కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడంతో కయాదు పేరు వెలుగులోకి రాలేదు. ప్రస్తుతం అనుదీప్ కేవి దర్శకత్వంలో రూపొందుతున్న %-%ఫంకీ%-% సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయింది.

మిర్నా మీనన్ అద్భుత మైన లుక్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com